


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం , 17 సెప్టెంబర్ 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 13


కబ్జాకోరుగా ఖ్యాతి గడించిన ఘనుడు

డబ్బున్న అమాయకులే ఇతని టార్గెట్..

వైసిపి నాయకుని ముసుగులో దుప్పట పంచాయతీలు.. దౌర్జన్యాలు..

బ్లాక్ మ్యాజిక్ చేస్తానని బెదిరింపులు...



# అనంత నగరంలో మోసగాడు

## ఎవరీ నక్క వినయాల సత్తి

**అనంత నగరంలో నయా మోసగాడి ఆకృత్యాలు మితిమీరాయి. ఎక్కడో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మారుమూల గ్రామం నుండి అనంతపురం కు వలస వచ్చి కబ్జాకోరుగా ఘనతకెక్కిన ఘనుడితడు. ఇతగారి పేరు చెబితే చాలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు లిటిగేషన్ మాస్టర్ అని చెప్పేస్తారు. 2022 లోనే పలు పత్రికలు ఇతని కబ్జాలపై కథనాలు సైతం ప్రచురించాయి. అయితే.. వైసిపి నాయకుడిగా చలామణి అవుతూ..**

ఏపీ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్

దౌర్జన్యాల ప్రధాన అజెండాగా ఎంచుకొని అప్పటి ప్రజా ప్రతినిధుల పేర్లు చెప్పుకొని.. కొన్ని సందర్భాల్లో వారినే అడ్డం పెట్టి దుప్పట పంచాయతీలు చేసి ఎంతోమంది ఉసురు పోసుకున్నాడు. అనంతపురం నగరంలో ఓ ఆసుపత్రి విషయంలో ఇతగాడి వ్యవహారం మరింత సృష్టించి పోయింది.

మిగతా 2లో

### ఎవరీ నక్క వినయాల సత్తి..

ఎవరీ నక్క వినయాల సత్తి అన్న విషయం అనంత వాసులందరికీ సుస్పష్టంగా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలియకపోతే.. ఎంతో వినయంగా మొదట దగ్గరికి చేరి ఆ తర్వాత ఎం ధర్మరాజు ఎంఏ సినిమా నిజజీవితంలో చూపించే అంత దుర్మార్గుడని అతని బారిన పడ్డ బాధితులు అనేకమంది బాహటంగానే వాపోతున్నారు. డబ్బు కోసం అక్రమ మార్గంలో ఆస్తులు సంపాదించేందుకు క్షుద్ర పూజలను ఆశ్రయించడం.. వైసిపిని అడ్డం పెట్టుకుని బెదిరింపులకు పాల్పడడం.. రౌడీ మూకలను వెంటేసుకొని దౌర్జన్యాలు చేయడమే ఇతని నైజం. ఇక ఇతగాడి గుట్టుమట్టులన్నీ వరుస కథనాల రూపంలో నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది.



# శ్యామ్ ర్యాంకుల స్కామ్

## నిరుద్యోగుల భవిష్యత్తుతో రప్పా.. రప్పా..


కార్పొరేట్ విద్యాసంస్థలకు మించి ప్రచారం...

- అభ్యర్థుల తరఫున మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ధైర్యం ఉందా శ్యామ్..?
- ప్రభుత్వాధికారులూ ఏ గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్నారు సార్..?

ఒకే అభ్యర్థి ఫోటోతో శ్యామ్‌తో సహా 10 సంస్థలు ప్రచారం...

**ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం శ్యామ్ ర్యాంకుల స్కామ్ రికార్డులు బద్దలు కొడుతోంది. అడిగేవారు లేరనుకున్నారో లేక ప్రభుత్వ అధికారులు ( మామూళ్లు ఇస్తే) ఏ గుడ్డి గుర్రానికో పళ్ళు తోముతుంటారు అనుకున్నారేమో కానీ శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ చేస్తున్న ప్రాపగాండా ప్రచారం కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలకు మించిపోతోంది. ఒకే అభ్యర్థి ఫోటోతో శ్యామ్ తో సహా 10 సంస్థలు ప్రచారం చేసుకుంటున్నాయి. మరి వీరిలో అసలు ఎవరు..? మిగిలిన నకిలీ సంస్థలు ఏవి..?**

ఏపీ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్



# ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

### స్మార్ట్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని 9 వ వార్డులో మంగళవారం జరిగిన స్మార్ట్ కార్డుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన స్మార్ట్ కార్డులలో కుటుంబ యజమానిగా తల్లిని పేర్కొని సమాజంలో మహిళలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వడం జరిగిందని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ తో రూపొందించిన ఈ కార్డులో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేయబడి ఉంటాయన్నారు. అంతే కాకుండా ఎప్పుడు? ఎక్కడ? స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ఏ ఏ సరుకులు ఎంత మొత్తంలో తీసుకున్నారో? కూడా నమోదై ఉంటుందన్నారు. కార్డు స్వైప్ చేయగానే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 97,707 రేషన్ కార్డు దారులకు ప్రతి నెలా రేషన్ పంపిణీ చేస్తున్నట్లు

మిగతా 2లో



### ఎంపికైన డీఎస్సీ అభ్యర్థులు

# 18న విజయవాడకు పయనం..

### ముఖ్యమంత్రి సమక్షంలో అపాయింట్మెంట్ ఆర్డర్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** 2025 మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేయనున్నారు. ఈనెల 18వ తేదీన ఉదయం 6 గంటలకు అనంతపురం ఆలమూరు రోడ్‌లోని పివీ కేకే కళాశాలలో ఎంపికైన అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు. మంగళవారం స్థానిక డిఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లా నుండి 45 బస్సులలో దాదాపు 2100 వందమంది అభ్యర్థులు పివికేకే కళాశాల నుండి ఉదయం అల్పాహారం అనంతరం బయలుదేరడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ వెంట తప్పకుండా ఆధార్ కార్డు, బ్లాంకెట్, పిల్ లో, అంబ్రెల్లా తెచ్చుకోవాలని సూచించారు. 19వ తేదీన విజయవాడలో జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే నూతన అభ్యర్థులకు ఈనెల 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, వేదికను రాష్ట్ర అధికారులు నిర్ణయించిన తర్వాత తెలియజేస్తామని డీఈఓ ప్రసాద్ బాబు చెప్పారు. కార్యక్రమంలో ఏడి2 శ్రీనివాసులు, డిప్యూటీ డీఈవోలు శ్రీనివాస్, జాన్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## డబల్ సెంచరీ సాధించిన తాడిపత్రి క్రీడాకారుడు



తాడిపత్రి, మేజర్ న్యూస్: కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్ 23 మల్టీ డే ఇంటర్ డిస్టిక్ క్రికెట్ మ్యాచెస్ లో అనంతపురం జిల్లా జట్టు మరియు కడప జిల్లా జట్టు తలపడుతున్నాయి. అనంతపురం జిల్లా జట్టులో తాడిపత్రి పట్టణానికి చెందిన తవిశాల మహేంద్ర రెడ్డి 235 పరుగులు సాధించాడు. డబల్ సెంచరీ సాధించినందుకు సీనియర్ కోచ్ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారులు ,కోచ్ భార్గవ్ అభినందనలు తెలియజేశారు.

## తెలుగు సంస్కృతి అకాడమీ ఛైర్మన్‌కు సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: తెలుగు సాంస్కృతిక అకడమి చైర్మన్ గా ఆర్.డి. విల్సన్ బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళ క్షేత్రంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఆర్డీవిల్సన్ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు లు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్ డి విల్సన్ కి బిజెపి అధ్యక్షులు గుర్తించి చైర్మన్ పదవిని ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగు భాష సాంస్కృతి రచయితలు గుర్తించి అన్ని లైబ్రరీలో సదుపాయాలు కల్పించే విధంగా చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిన్న పెద్దన్న, సత్యం, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనంత నగరంలో మోసగాడు..

» మొదటి పేజీ తరువాయి

నక్కు వినయాలతో మొదట దగ్గరకు చేరిన ఈ సత్తిపండు ఆ తర్వాత బ్లాక్ మైలర్ అవతారం ఎత్తాడు. చూసేందుకు సాంప్రదాయని.. సుద్దపూసని గా కలరింగ్ ఇచ్చే ఇతని జీవిత చరిత్ర అంతా నేటి దినపత్రిక సూర్య చేతికి చిక్కింది. కబ్జాలే కాదు సుమ బ్లాక్ మ్యాజిక్కులు చేయడంలో కూడా ఇతను దిట్ట. తన సొంత గ్రామం నుంచి అక్కడి స్థానికులు తరిమికొట్టిన వ్యవహారం మొదలు నేటి వరకు ఈ ఘరానా మోసగాడు చేసిన మోసాలన్నిటిని అంతకు మించి చెప్పాలంటే పాపాలన్నిటిని పాఠకుల ముందుకు తీసుకురాబోతున్నాం.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### డాక్టర్ కార్తీక్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



వెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రాథమిక వైద్యశాల నందు గ్రామాల పరిశుభ్రతపై ఆరోగ్య సిబ్బందితో డాక్టర్ కార్తీక్ రెడ్డి, టిడిపి నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వర్షాలు కురవడంతో గ్రామంలో పిల్లలకు, పెద్దలకు విష జ్వరాలు అధికంగా రావడం జరుగుతున్నాయని కావున సర్పంచులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, స్వచ్ఛభారత్ సిబ్బందితో గ్రామాల్లోని కాలనీలో నందు బ్లీచింగ్ పౌడర్ మరియు పాగింగ్ చేపట్టాలని, అలాగే ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల దేవరలో పాల్గొన్న వైసీపీ నాయకులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం ఊరు దేవర ఘనంగా నిర్వహించారు. 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు శ్రీ దేవమ్మ దేవి పోలేరమ్మ దేవి జాతర పూజలు నిర్వహించారు. ఈ పూజలో వైసిపి నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి 16వ మంగళవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం అమ్మవార్లకు ప్రత్యేక భక్తుల సమక్షంలో ఊరేగింపు కార్యక్రమం రాత్రికి అమ్మవార్లకు బోనాల జ్యోతుల ఊరేగింపు కార్యక్రమం అర్ధరాత్రి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం బలి కార్యక్రమంలో ఇంకా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు పెద్దలు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే
# కూటమి ధ్యేయం

» మొదటి పేజీ తరువాయి

ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. స్వార్థపూరిత నేతల చేతుల్లో పాలన ఎలా ఉంటుందో గత వైకాపా నాయకులు గుర్తు చేశారన్నారు. కర్నాటక మద్యాన్ని తీసుకొచ్చి మన ప్రాంతంలో అమ్మి పిల్లల భవిష్యత్తు నాశనం చేశారని విమర్శించారు. ప్రజల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని కర్నాటకకు తరలించి సొమ్ము చేసుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించారని వైకాపా నాయకులపై విరుచుపడ్డారు. కాగా చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం పేదరికం లేని సమాజాన్ని చూడాలనే ధ్యేయంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్టీ కమీషనర్ దివాకర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, వార్డు ఇంఛార్జి పోరాళు పురుషోత్తం, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వాహన మిత్ర అమలుపై ఆటో యజమానుల హర్షం:**

వాహన మిత్ర ద్వారా ఆటో యజమానులకు ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలుగునాడు ట్రేడ్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సమక్షంలో మంగళవారం స్థానిక వినాయక కూడలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు ఫోటోలకు వారు పాలాభిషేకం చేసి కృతజ్ఞత చాటుకున్నారు.

## గలగల గ్రామ సచివాలయంలో కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రం లోని గలగల గ్రామంలో రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మరియు క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న ఆదేశాల మేరకు గ్రామ సచివాలయం నందు మంగళవారం టిడిపి మండల నాయకులు పై దొడ్డి రాజన్న, బంజా ఓబయ్య వీఆర్వో మంజునాథ కలిసి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం పై దొడ్డి రాజన్న, వీఆర్వో మంజునాథ,మాట్లాడుతూ ఏటీఎం కార్డు మాదిరిగా రేషన్ కార్డ్ ప్రభుత్వం అందించింది ఇందులోనే కుటుంబ వివరాలన్నీ ఉంటాయన్నారు. ఈ కార్డ్ లో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మన మొబైల్లో మన కుటుంబ వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఈ స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వం ముందు ముందు మరింత సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజకుమార్,తలారి లోకేష్,బంజీఓబయ్య,తలారి లక్ష్మన్న,ఉచ్చావు చిన్న బొమ్మన్న, వడ్డే గురుస్వామి, రామచెంద్రప్ప, సురిలింగప్ప. మాజీ సర్పంచ్ నాగరాజు, యవరాజు, జయన్న, వీరేష్, వన్నీరుస్వామి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు

### స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్ పై శిక్షణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2025 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళలు బలమైన కుటుంబాలకు మూలమని అందుకే ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటుందని గుర్తు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా ముక్కు, చెవి, గొంతు సంబంధించి సమస్యలు, మధుమేహం, క్యాన్సర్, ప్రసూతి సేవలు, రక్తహీనత మొదలైన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. వైద్య సిబ్బంది మహిళలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ వెంకటేష్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నారాయణ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నారాయణ ఏఎస్ఐ గా పదోన్నతి పొంది గుంతకల్లు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ నారాయణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ కి, గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ కి, రెండో పట్టణ సీఐ మస్తాన్ కి, నాతోటి సహచరులకు, ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు అని తెలిపారు. ఒక ఉద్యోగిగా ప్రమోషన్ వచ్చిందంటే బాధ్యత పెరిగిందని అర్థమని, నా బాధ్యతను నేను సక్రమంగా నిర్వహిస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తానని తెలియజేశారు.

## చోళ సముద్రం, కొర్రకోడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు, చోళ సముద్రం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది, రైతుల సమావేశంలోచర్చించిన విషయాలు ఎరువుల లభ్యత వినియోగం గుర్చి రైతులకు తెలియజేయడం జరిగింది, మండల వ్యాప్తంగా రైతులు కు కావలసిన ప్రత్యామ్నాయ విత్తల ప్రణాళికను గ్రామస్థాయిలో నివేదిక తీసుకోవడం జరిగింది, ఈ పంట సంబంధించి డి పట్టా, చుక్కల భూములు వివరాలు వస్తున్నాయి కావున రైతులు 30 తేదీ లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

## నానో యూరియా వినియోగంపై
# రైతులకు అవగాహన

### రాకెట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతులు సాంప్రదాయ యూరియాకి బదులు నానో యూరియా, నానో డి ఏ పి వాడడం అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యూరియాకు బదులుగా నానో యూరియా, నానో డి ఏ పి వాడడం వల్ల ఫలితంలో ఎలాంటి తేడా ఉండదని గుర్తు చేశారు. పిఎం కిసాన్ యంత్ర పరికరాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ రైతులు సాగు చేసిన ఆముదం పంటను పరిశీలించారు. ఆముదం పంటపైన అక్కడక్కడ దాసరి పురుగులు, పిండి నల్లి, తామర పురుగులు ఉన్నట్లు గుర్తించి, పురుగు నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. దాసరి పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రా ఎకరాకు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. తామర పురుగు నివారణకు ఇమిడా క్లోఫైడ్ 100 గ్రా ఎకరాకు 150 లీటర్ల నీటిలో కలిపి పిచ్చి కారి చేస్తే మేలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, ఎంపీఈఓ రామ్మూర్తి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానించిన ఏపీ ఐసీసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలో ఎస్సార్సీ కార్యాలయంలో మంగళవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ను ఏపీఐసీసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఏపీఐసీసీ చైర్మన్ చల్లా లక్ష్మీప్రసాద్ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని, వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతానికి ఏపీ ఐసీసీ చైర్మన్ అన్ని విధాలుగా దుర్గం అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబుతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని ఏపీఐసీసీ చైర్మన్ ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఏపీఐసీసీ చైర్మన్ కు ఎమ్మెల్యే ఘన సన్మానం చేశారు.

# శ్యామ్ ర్యాంకుల స్కామ్..

మొదటి పేజీ తరువాయి

**నిరుద్యోగుల భవిష్యత్తుతో శ్యామ్ రప్పా రప్పా..**






నిరుద్యోగుల భవిష్యత్తుతో శ్యామ్ రప్పా.. రప్పా.. ఆడుకుంటున్నాడు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూసే విద్యావం తులైన ఔత్సాహికుల కలలను కాసులు గా మలుచుకుంటూ వారి జీవితాలన్నే అంధకారంలోకి నెడుతున్నాడు శ్యామ్. ఔను.. ఇది ముమ్మాటికి నిజం. ఎవరు దీన్ని కాదనలేని నిష్ఠూర సత్యం. ఉదాహరణకు ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాలను పరిశీలిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా 6014 ఉద్యోగాలను అభ్యర్థులు కైవసం చేసుకోగా.. అందులో 4678 ప్లస్ ఉద్యోగాలను శ్యామ్ వద్ద తర్ఫీదు తీసుకున్న అభ్యర్థులు మాత్రమే కైవసం చేసుకున్నారని ప్రచారం చేసుకుంటున్నాడు. ఇక రాష్ట్రంలో వేరే అకాడమీలే లేవా..? లేక అకాడమీలలో కోచింగ్ తీసుకోకుండా ఉద్యోగాలు సాధించిన వారు లేరా..? ఏంటయ్యా శ్యామ్.. వినేవాడు చెవిటోడైతే.. పాదేవాడు గాన కోకిల అన్నట్టుంది నీ వ్యవహారం. కొంచమైనా స్రృహ్పు మార్చు. చేసుకునేది తప్పుడు ప్రచారమైనా.. వాస్తవానికి కాస్త అటు ఇటుగా అయినా ఉండాలి కదా అని నీ సహచర అకాడమీల నిర్వాహకులే నవ్విపోతున్నారు.

**అభ్యర్థుల తరపున మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ధైర్యం ఉందా శ్యామ్..?**

శ్యామ్ ఎంచుకున్న వక్రమార్గం గురించి.. అద్దెకు తెచ్చుకున్న అభ్యర్థుల గురించి... లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి చేసుకుంటున్న తప్పుడు ర్యాంకుల ప్రచారం గురించి.. శ్యామ్ ఇన్స్టిట్యూట్స్ లో ప్రభుత్వ బడులకు టోకరా ఇచ్చి సివిల్ కోడ్ కు విరుద్ధంగా పాఠాలు చెబుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల గురించి.. మీడియా అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ధైర్యం ఉందా శ్యామ్.. నీ స్కామ్ బట్టబయలైనా.. నిన్ను కాపు కాస్తున్న అధికారులకు నీ ఉచ్చులో పడి మోసపోయిన నిరుద్యోగుల ఉసురు తగలక మానదు.

## దొడగట్ట పంచాయతీలో స్మార్ట్ కార్డులు పంపిణీ మాజీ సర్పంచ్ బోయ రామాంజనేయులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట పంచాయతీలోని మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను తెదేపా సీనియర్ నాయకుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్, బోయ రామాంజనేయులు, చెరువు సంఘం అధ్యక్షురాలు బోయ రమాదేవి ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేపట్టారు.. ఈ కార్యక్రమంలో వీఆర్వో రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో మంగళవారం దాతలు వృద్ధులకు ఉదయం మధ్యాహ్నం రాత్రి భోజన ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్ కు చెందిన ఓంకార్ జ్యువెలర్స్ నిర్వాహకులు భాద్రపద బహుళ దశమి సందర్భంగా కీర్తిశేషులు షరాబు. నాగ రత్నమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు ఓంకారాచారి, కోడలు నాగప్రవల్లిక మనవరాళ్లు. క్షేత్ర, ప్రేక్ష ఈ కుటుంబ సభ్యులు వృద్ధులకు ఉదయం టిఫిన్, రాత్రి భోజన సదుపాయం కల్పించారు. అలాగే పట్టణంలోని గన్నె వారిపల్లి కాలనీకి చెందిన గోపరాల గోత్రోద్భవులు దేరింగుల వేణుగోపాల్, ప్రమీల దంపతుల కుమారుడు కీర్తిశేషులు దేరింగుల మనోజ్ కుమార్ రెండవ వర్ధంతి సందర్భంగా వీరి కూతురు. వాసవి ఈ కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## నేటి నుండి మండల వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు

**వైద్యాధికారి డా రాజేష్ కుమార్**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : నేటి నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు మండల వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. నేడు బుధవారం మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో తహసిల్దార్ చేతుల మీదుగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణకుకై మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరుగుతుంది. ఆరోగ్య కరమైన మహిళలు, అందమైన కుటుంబాలు కోసం నిర్వహించే ఈ ఆరోగ్య శిబిరాలలో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కాన్సర్, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిశోరా బాలికలకు ఆరోగ్య పరీక్షలు, మానసిక వైద్య పరీక్షలు, తల్లి, బిడ్డలకు సేవలు అందిస్తామని మండల ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు.

## మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి - భాజపా నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన పురస్కరించుకుని భాజపా నాయకులు మొక్కల పెంపకం చేపట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంపకంలో పాలు పంచుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు, కార్యకర్తలు పలు కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేస్తూ మొక్కల పెంపకం వలన కలుగు ప్రయోజనాలు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ఏ విధంగా మొక్కలు, వృక్షాలుగా మారి ఉపయోగపడతాయో విశదీకరించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం కోకన్వీనర్ పొట్టే గంగాధర్, మాజీ మండల అధ్యక్షుడు చింత చౌడయ్య హోటల్ తిరుమల రెడ్డి, తిరంపురం జగదీష్ కుమార్, పాండు లక్ష్మీదేవి, దాసరి జయరాముడు, రవినాథ్, గిరి, రాజు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న టీడీపీ నాయకుడు ధర్మతేజ, టీడీపీ మండల నాయకులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగళవారం పెరుగుపాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సిద్ధారెడ్డి ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న మారెమ్మ జాతరలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో కలసి టీడీపీ నాయకులు దేవినేని ధర్మతేజ మరియు మండల నాయకులు గు రు ప్రసాద్, నగేష్ యాదవ్, తిమ్మరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దేకుంట గ్రామంలో క్రొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

**పాల్గొన్న తహసిల్దార్, ఎంపీపీ, సర్పంచ్, టిడిపి నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో కొత్త స్మార్ట్ రైస్ కార్డులు అధికారులు నాయకులు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ రత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, టిడిపి నాయకులు పాల్గొని లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గతములో రేషను కార్డుదారులకు పంపిణీ చేయబడిన రేషను కార్డుల స్థానములో ప్రభుత్వం క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులనుపంపిణీ చేస్తుందని, ఏటిఎం కార్డు పరిమాణంలో కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, చౌక ధరల దుకాణం సంఖ్య, క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్ తో కొత్త స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడమైనది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే, కుటుంబానికి సంబందించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును రూపొందించడమైనది తెలిపారు. గ్రామంలో మూడు స్టోర్లకు గాను 807 స్మార్ట్ కార్డ్ లు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్టోర్ డీలర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి వేముల పాడు గ్రామం నందు మంగళవారం తెదేపా నాయకులు చుక్క లూరు రామచంద్రారెడ్డి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం జారీ చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చుక్కలూరు విజయ లక్ష్మి, చుక్కలూరు రామచంద్రారెడ్డి, చుక్కలూరు ప్రవీణ్, చుక్కలూరు బద్రి, చెక్క నారాయణ, గద్దం నరసింహ రాజు, డీలర్ వెంకటేష్, హాజీ భాష, రాచమల్ల బీముడు, నారబోయన నాగశేషుడు, మాభు, గురునాథ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలకు నాలుగు ఫ్యాన్లు వితరణ



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నగరూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం 1987-1992 బ్యాచ్, (6 నుండి 10వ తరగతి పూర్వ విద్యార్థులు) 8వేల రూపాయలు విలువ గల 4 సీలింగ్ ఫ్యాన్లు ప్రధానోపాధ్యాయులనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ మోహన్, రాం భూపాల్ రెడ్డి 10మంది పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి

**చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్**




వజ్రకరూర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. మండలంలోని చాబాల గ్రామంలో సర్పంచ్ మల్లెల జగదీష్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. కార్డుదారులు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిత్యవసరాలను పొందవచ్చని భరోసా ఇచ్చారు. అర్హత కలిగి తెల్ల రేషన్ కార్డు లేని వారు గ్రామ సచివాలయానికి వెళ్లి అక్కడ కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేంద్ర, స్టోర్ డీలర్ సాకే నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక విద్యారంగ సమస్యలపై రణభేరి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణము నందు ఆర్థిక విద్యా రంగ రణభేరి కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రాజా, కోటి, జయచంద్ర రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు లింగమయ్య, గోవిందు, రమణయ్య, అనిల్, వెంకట్రామిరెడ్డి, నాగరాజు, అర్జున్, యుటిఎఫ్ నాయకులు యు. శ్రీనివాసులు, శ్యామ్, వెంకటేశులు, ఓబుళపతి, జయరాములు, జి. నాగరాజు, వి. శ్రీనివాస్, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలైనా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదని, ఉపాధ్యాయుల సమస్యలపై సెప్టెంబర్ 15వ తేదీ నుండి 19వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా 5 దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, సెప్టెంబర్ 25న విజయవాడలో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికే అల్టిమేటం ఇవ్వడం ద్వారా "రణభేరి" మోగించాలని నిర్ణయించడం జరిగిందని, కావున ఉపాధ్యాయ మిత్రులందరు యుటిఎఫ్ చేపట్టిన ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరడమైనదని తెలిపారు.


## నేడు శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : విశ్వబ్రాహ్మణ పెద్దలకు సోదరులకు బంధువులకు మహిళలకు ముందుగా అందరికీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి శుభాకాంక్షలు అని, నేడు అనగా బుధవారం ఉదయం 10:00 గంటల నుండి శ్రీ విశ్వకర్మ భగవాన్ యొక్క పూజా కార్యక్రమాలు మన సంఘం ఆఫీస్ నందు జరుగునని, కావున ప్రతి ఒక్కరు మీ కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా విశ్వబ్రాహ్మణ సంఘం గుంతకల్ మండలం ప్రెసిడెంట్ కె రవి ఆచారి, సెక్రెటరీ వి నటేశాచారి, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నని తెలిపారు.

## విధులకు హాజరుకాని ఉపాధ్యాయుడు మాకొద్దు

### ఎంఈఓలకు విన్నవించిన గ్రామ ప్రజలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పాఠశాలకు విధులు హాజరుకాని ఉపాధ్యాయు డు మాకొద్దంటూ మండల విద్యా శాఖ అధికారుల కు మహంతపురం గ్రామప్రజలు విన్నవించారు. మండల పరిధిలోని మహంతపురం ప్రాథమికోన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉన్నారు. 2022 నుండి ఉపాధ్యాయుడిగా జాయిన్ అయినా శివశంకర్ పాఠశాల విధులకు పూర్తిగా హాజరు కాకుండా దుమ్మాకొట్టాడు. ఆ ఉపాధ్యాయుడుపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోగా తిరిగి అలాంటి ఉపాధ్యాయుని మహంతపురం ప్రాథమికోన్నత పాఠశాలకు కేటాయించడంతో ఆగ్రహానికి గురైన మహంతపురం గ్రామ ప్రజలు మంగళవారం మండల విద్యాశాఖధికారులు శంకరన్న, తిప్పేసాములను కలిసి గత మూడు సంవత్సరాల నుండి విద్యలకు హాజరు కాని ఉపాధ్యాయుడు వల్ల మా పిల్లలు, మేము చాలా నష్టపోయామని ఇలాంటి ఉపాధ్యాయులు తిరిగి అక్కడే నియమిస్తే ఆయన పాఠశాలకు హాజరు కాకపోగా మా విద్యార్థుల జీవితాలు చిందరా వందర అయ్యే ప్రమాదం ఉందని, ఇలాంటి ఉపాధ్యాయుడు మాకు వద్దంటూ స్థానిక మండల విద్యాశాఖ అధికారులకు వారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మసాలా జగన్, విద్యాకమిటీ ఛైర్మన్ విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంట సస్యరక్షణ చర్యలపై అవగాహన

### గడేకల్, ఎన్ తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**విడపనకల్, మేజర్ న్యూస్ :** కంది పంట సాగు చేసిన రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని గడేకల్లు, ఎన్ తిమ్మాపురం గ్రామాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు సూక్ష్మ పోషకాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో రైతుల సాగుచేసిన కంది పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూక్ష్మ పోషకాలైన జింక్, ఐరన్, మెగ్నీషియం, సల్ఫర్ లోపాలను గుర్తించి వాటి నివారణ చర్యలను వివరించారు. అవసరాన్ని బట్టి ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్, 10 కేజీల సల్ఫర్, రెండు నుంచి నాలుగు కిలోలు బోరాక్స్ సాళ్ల మధ్యలో వేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎకరానికి ఐదు కేజీల ఫాస్ఫేట్ మొబి లైజింగ్ మైకో రైజ ను 200 పేజీల పశువుల ఎరువులు కలిపి విత్తనం కింద పడేవిధంగా వేయాలన్నారు. దీంతో మొక్క నీటి ఎద్దడి తట్టుకొని, రోగ నిరోధక శక్తి పెంచుకుంటుందని గుర్తు చేశారు. అంతేకాకుండా కొన్ని రకాల సూక్ష్మ పోషకాలు, హార్మోన్లు మొక్కలకు అనుకూలిస్తాయన్నారు. దీంతో అధిక దిగుబడి రావడమే కాకుండా నేల సారవంతత పెరుగుతుందని రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్, వ్యవసాయ సహాయకులు అశోక్ కుమార్, లక్ష్మన్న, రైతులు భీమ లింగ, ఓబులేసు,కె. భీమ లింగ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో రైతులకు యూరియా.. ఏఓ అన్వేష్ కుమార్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో పీఎసీయస్ మరియు రైతు సేవా కేంద్రాల ద్వారా శింగనమల, తరిమెల,కల్లుమడి, రాచేపల్లి, కొరివిపల్లి, ఉల్లికల్లు గ్రామాలలో 138.6 టన్నుల యూరియ రైతులకు పంపిణి చేయటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.యూరియ మిగిలిన అన్ని రైతు సేవా కేంద్రాలలో 126 టన్నుల యూరియ ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు. 3 రోజులలో యూరియా ఆయా రైతు సేవా కేంద్రాలకు చేరుతుందని యూరియా చేరిన వెంటనే రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణి చేస్తామని మండల రైతులకు తెలియజేశారు.

## దశభుజ గణపతి ఆలయ అభివృద్ధికి

# సర్కిల్ వినాయక కమిటీ విరాళం

### ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.3.30లక్షల చెక్కు అందజేత




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ దశభుజ మహాగణపతి ఆలయ అభివృద్ధి కోసం స్థానిక వినాయక సర్కిల్ కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా రూ.3.30 లక్షల చెక్కును ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు అందజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే తో పాటు దశభుజ గణపతి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారాలతో దశభుజ గణపతి ఆలయాన్ని కమిటీ సభ్యులు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతుండడం ఆనందం కలిగిస్తోందన్నారు. తనవంతు కూడా సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. కర్నాటక రాష్ట్రానికి పొరుగున ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలో ఎన్నో ప్రసిద్ధి గాంచిన పురాతన దేవాలయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రసిద్ధి చెందిన ఆలయాలను ఒకేసారి సందర్శించుకునేందుకు వెసులుబాటు కలిగేలా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఇదివరకే నేమకల్లు ఆంజనేయ స్వామి, రాయదుర్గంలో ప్రసిద్ద వేంకటర మణ స్వామి దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల అవి విడుదల కాలేదన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దశభుజ గణపతి ఆలయ కమిటీ చేర్మెన్ బీఎస్టీ వెంకటేసులు, కార్యదర్శి బండి సుధాకర్ , సర్కిల్ వినాయక కమిటీ ప్రెసిడెంట్ బీసా శ్రీనివాసులతో పాటు సభ్యులు కొండా శ్రీనివాసులు, మామిళ్ల మల్లికార్జున, కెరె వినాయక , తాయి శేఖర్ , శ్రేయాసిస్ శీన , అనిల్ నాయుడు, చంద్రశేఖర్ , కెరె నాగరాజు , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల భూ సమస్యను

# రాజకీయం చేయెద్దు

### ఎవరి హయాంలో ఎన్ని దాడులు జరిగాయో చర్చలకు సిద్ధమా ?

### టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** గత మీ వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని దాడులు జరిగాయో, ప్రస్తుత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్ని దాడులు జరిగాయో, మీరు చర్చల కు సిద్ధమంటే మేము సిద్ధంగా ఉన్నామని ఆత్మకూరు ఎంపీపీ హేమలత కు, వైసిపి నాయకులకు టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు సవాళ్లు విసిరారు. ఆత్మకూరు మండలంలోని శనివారం తలుపూరు గ్రామంలో జరిగిన అన్నదమ్ముల భూ పరిష్కార సమస్యకు రాజకీయ రంగు పులిమి, టిడపి కుటుంబ ప్రభుత్వం పై రంగు పులమడం, ప్రస్తుత అధికార కూటమి ప్రభుత్వంపై అనవసరంగా పత్రికలో రాయించడం సమంజసం కాదని శ్రీనివాసులు హెచ్చరించారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఇదే ఆత్మకూరు మండలంలో బ్రాహ్మణ యాలేరు గ్రామంలో సాటి కురుబ కులస్తులపైన వైసిపి నాయకులు దాడి చేసి, మహిళలు అను చూడకుండా జుట్టు కత్తిరించడం తమకు తెలియదా అని హెచ్చరించారు. సాటి కులస్తులపైనే దాడులు జరిగితే, అప్పుడు మీ ప్రభుత్వంలో మీరేమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మన ఒక్క ఆత్మకూరు మండలంలోనే కాకుండా, అనంతపురం జిల్లా రాష్ట్ర యావత్తు కూడా, అప్పట్లో మీ వైసీపీ ప్రభుత్వం హయాంలోనే, దళితులు బడుగు వర్గాల వారి పై దాడులు జరిగాయని, ఇందుకు మేము చర్చలు కైనా సిద్ధంగా ఉన్నామని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, హిందూపురం అధికార ప్రతినిధి శశాంక్ బాబు, ప్రధాన కార్యదర్శి నరసింహా చౌదరి కురువ తిప్పు స్వామి, కురుబ ఆది, మంగళఆనందు కురుబ అశోక తెలిపారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర టిడిపి కార్యాలయం సూచనల మేరకు టీడీపీ రాష్ట్ర నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కడియాల కొండన్న, డివిజన్ ఇన్చార్జులు సుంకన్న, కుళ్లాయప్ప, రామాంజి, ఫణీంద్ర, హాజీపీరా ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఎమ్మెల్యే ప్రత్యేక సూచనలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, వీఆర్వోలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## హిందూ శ్మశాన వాటికలో కంప చెట్లు తొలగింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు వెలిగొండ రహదారి వద్ద ఉన్న హిందూ స్మశాన వాటిక కంప చెట్లకు నిలయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తొలగించే చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గౌరవ సభ్యులతో కలిసి మంగళవారం హిందూ స్మశాన వాటికలో ఉన్న కంప చెట్ల తొలగింపు పనులు చేపట్టారు. జెసిబితో స్మశాన వాటిక పొడవునా వేపుగా పెరిగిన కంప చెట్లు తొలగించి, అక్కడ పరిశుభ్రత చర్యలు చేపట్టారు. దీంతో ఎన్నో ఏళ్లుగా కంపచెట్లతో దర్శనమిస్తున్న స్మశాన వాటిక సుందరంగా తయారైంది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అమావాస్య పూజలు చేసుకునేందుకు స్మశాన వాటిక సౌకర్యవంతంగా తయారవడంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, ఎం రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, రవికుమార్, తెదేపా మైనార్టీ నాయకులు కలందర్, పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## స్వష్ఠ నారీ శక్తివంతమైన అభియాన్ కార్యక్రమం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో ఈ నెల 17 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు స్వష్ఠ నారీ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తరిమెల మెడికల్ ఆఫీసర్ శంకర్ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించడం జరుగుతుందని తెలాపారు. అనంతరం సోదనపల్లి,సి. బండమీద పల్లి,జులా కాలువ,శింగనమల, రాచేపల్లి, సలకం చెరువు,వెస్ట్ నరసాపురం,పెరవలి,ఆకులేడు వైద్య శిబిరంలు నిర్వహిస్తామని తెలియజేశారు.డాక్టర్ శంకర్ నాయక్ డాక్టర్, తేజస్విని ఆధ్వర్యంలో మహిళలకు వైద్య పరీక్షలు,ఆరోగ్య సేవలు,వైద్య సలహాలు ఆరోగ్యకరమైన జీవనశైలి పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## బెలుగుప్ప గ్రామంలో ఎస్సీ కాలనీలో నీటి ఊట



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో లక్ష్మీ బజార్, ఎస్సీ కాలనీలో రెండు నెలలుగా కురిసిన వర్షాలకు ఎస్సీ కాలనీలో ఇండ్లలోకి, లక్ష్మీ బజార్లో అండర్ గ్రౌండ్ లోకి నీళ్లు ఊట ఎక్కువై నీళ్లు వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు తహసిల్దార్ అనిల్ కుమా ర్, ఆర్డబ్ల్యూఎస్ జే ఈ హర్షవర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మంజునాథ మంగళవారం ఎస్సీ కాలనీ లోకి వెళ్లి అక్కడ సమస్యను చూసి అక్కడ కాలనీ వాసులతో తహసిల్దార్ మాట్లాడుతూ రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలకు మాంగోటి చెరువు, నాగల చెరువు నిండడం వలన, సమీపంలో జీడిపల్లి రిజర్వాయర్ ఉండడం వల్ల, ఊట నీరు రావడం జరుగుతుంది కావున దెబ్బతిన్న ఇంటిలో గానీ పడిపోయే పరిస్థితిలో ఉన్న ఇంటిలో ఉండకూడదని వేరే ఇంటిలో ఉండాలని, ఈ సమస్యలను ఆర్డీవోకి తెలుపుతామన్నారు. అనంతరం ఆర్ డబ్ల్యూ ఎస్ జె ఈ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ చెత్తాచెదారం లేకుండా క్లీనింగ్ చేయాలని పంచాయతీ సిబ్బందికి తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నగేష్, తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు, వన్నూరు స్వామి కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న 1482.30 మెట్రిక్ టన్నుల యూరియా




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆర్ సి ఎఫ్ కంపెనీకి చెందిన 1482.30 మెట్రిక్ టన్నుల యూరియా మంగళవారం జిల్లాకు చేరుకున్నట్లు అనంతపురం డివిజన్ ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలియజేశారు. నగర శివారులోని రైల్వే వేగన్లకు వచ్చిన యూరియాను ఆయన పరిశీలించారు. వచ్చిన 1482.30 మెట్రిక్ టన్నుల యూరియాలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు 899.01.మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు 583.29 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు ఏడిఏ తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా .. అవసరమైన మేరకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నామని ఏడిఏ తెలియజేశారు.

## జిల్లాలో రైతులకు అందుబాటులో 3247 టన్నుల యూరియా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా రైతులకు 3247 టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారిని యూ. ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో 346 మెట్రిక్ టన్నులు, సొసైటీ లలో 204 మెట్రిక్ టన్నులు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద 565 మెట్రిక్ టన్నులు, హెూల్ సేల్ డీలర్లు, ఏపీ మార్కెట్ వద్ద 1479 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాములలో 112 మెట్రిక్ టన్నులు, రవాణా క్రింది 542 మెట్రిక్ టన్నులు మొత్తంగా జిల్లాలో 3247 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఆర్సిఎఫ్ కంపెనీ ద్వారా 1482.3 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందని ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారుల ద్వారా ప్రతి గ్రామము, ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో యూరియా వాడకం పై ప్రతిరోజు అవగాహన నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారిని తెలిపారు.

## బండారు లీలావతిని కలిసిన కెజిబివి నాన్ టీచింగ్ ఉద్యోగులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రానికి చెందిన బిసి మహిళలు యం.వెంకటలక్ష్మి,కోటా సరస్వతి చిట్టెమ్మ,ఉల్లి వెంకటలక్ష్మి,బి.శోభారాణి బండారు లీలావతిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారు టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని శాలువాలతో సన్మానించి ఫ్లవర్ బొకేలు అందించి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల కెజిబివి పాఠశాలలో మరియు కెజిబివి టైఫ్ 4 బాలికల హాస్టల్ నందు తమకు నాన్ టీచింగ్ ఉద్యోగ అవకాశం కల్పించి తమ కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,సీనియర్ నాయకురాలు బండారు లీలావతి మరియు కూటమి నాయకులకు, టిడిపి నాయకులకు ప్రత్యేక కృతజతలను తెలియజేశారు.

## బస్టాండ్‌లో వెయిటింగ్ రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా చిన్నపాటి వెయిటింగ్ గదిని మహిళల కోసం ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. మహిళలు, తల్లులు చిన్నారులకు ఆహారం తినిపించడం, పాలు పట్టించడం, ఇతర అవసరాల కో సం ఈ గదిని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగానే రోటరీ క్లబ్ సభ్యులను, వారు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, ఆర్టీసీ డిఎం మైనుద్దీన్, ఆర్ఎస్ రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు వాల్మీకి అనిల్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, పచ్చి పులుసు రాఘవేంద్ర బాబు, మంచి శివశంకర్, మహేష్ రెడ్డి, నామ రాఘవేంద్ర, ప్రసాద్, తాయి నితిన్, టిడిపి నాయకులు కేఎస్ బాహావుద్దీన్, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఎస్సీ కాలనీకి వెలుగులు నింపిన ఎమ్మెల్యే



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు విద్యుత్ సమస్య తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమును మండల నాయకులు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనితో మంగళవారం విద్యుత్ శాఖ ఏ ఈ జయవర్ధన్ రెడ్డి కాలనీలో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇకపై కాలనీలో విద్యుత్ వెలుగులు నింపడం జరిగింది. దీంతో కాలనీవాసులు ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణకు, మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విశ్వనాథరెడ్డి, చంద్ర మోహన్, నాగరాజు, కదిరప్ప, నరసప్ప, పాల్గొన్నారు.

# రామకృష్ణ నాయక్ మృతిపై ఎటువంటి అపోహలు వద్దు..

### - గుండెపోటుతోనే మృతి చెందారని వివరించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్ఐ విజయ్ కుమార్ ,నార్పల ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామానికి చెందిన రామకృష్ణ నాయక్ పై పోలీసులు ఎటువంటి దాడి చేయలేదని ఆయన కేవలం గుండెపోటుతోనే మృతి చెందారని తెలియజేశారు.గత ఆదివారం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో ఎస్ఐ విజయ్ కుమార్ మరి కొంతమంది సిబ్బందితో కలిసి తనీఖీ చేశారని తెలిపారు.తాండ గ్రామంలో మాంగా పెట్టి ఆడుతున్న రోహిత్ నాయక్,భాస్కర్ నాయక్, గోపాల్ నాయక్,సురేష్ నాయడక్ , రామకృష్ణ నాయక్ అందరు జూదం ఆడుతూ పట్టుబట్టారని వారి వద్ద నుండి రూ. 7650 నగదు, 52 ఆకులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.గ్రామ పెద్దలు సుదర్శన్ నాయక్ , శ్రీనివాసులు నాయక్ ,తిరుపాల్ నాయక్ ఎస్ఐ జోక్యంతో వారిని మరుసటి రోజు సోమవారం ఉదయం శింగనమల పోలీస్ స్టేషన్లో హాజరవాలని కోరారు. సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో రామకృష్ణ నాయక్ ఛాతి నొప్పితో బాదపడుతున్నారని పిర్యాదు చేశారు. అతని కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స కోసం గార్లదిన్నెలోని పిహెచ్సీ కి తరలించారు. పిహెచ్సీ వైద్యుడి సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం శింగనమలలోని సీహెచ్సీ రెపర్ చేశారు.అదేరోజు ఉదయం 10:30 గంటలకు కుటుంబ సభ్యులు అతన్ని తీసుకువచ్చి శింగనమల ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ డ్యూటీ డాక్టర్ రోహినాథ్ చికిత్స ప్రారంభించారు. ఉదయం 10:50 గంటలకు రోగికి తీవ్రమైన ఛాతి నొప్పి మరియు ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది.ఉదయం 11.40 గంటలకు డాక్టర్ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ రోగి ఎం. రామ కృష్ణ నాయక్ స్పృహ కోల్పోయాడు.ఈసీజీ తీసుకున్న తర్వాత వైద్యుడు అతని మరణాన్ని నిర్ధారించారని తెలియజేశారు.కొంతమంది వ్యక్తులు ఆరోపించినట్లుగా ఐదుగురు నిందితులను ఆదివారం రాత్రి లేదా సోమవారం ఉదయం పోలీసులు హింసిందారని వస్తున్న వార్తలలో ఎటువంటి నిజం లేదని తెలియజేశారు.పోలీస్ స్టేషన్ లోని సీసీటీవీ ఫుటేజ్ లను కూడా చూసి ధృవీకరించామని తెలిపారు. పైన పేర్కొన్న నిందితుల కదలికలు పోలీస్ స్టేషన్ లో ఎక్కడ కనిపించలేదని ఆయన నిర్ధారించారు.

## నీట్ పీజీలో మెరిసిన అనంత వైద్య కుసుమం

### రాష్ట్రస్థాయిలో 643 ర్యాంక్ తో సత్తా చాటిన సయ్యద్ షాహుర్ రఫాత్



అనంతపురం, మేజర్ న్యూస్ : నీట్ పీజీ వైద్య విద్యలో అనంతకు చెందిన వైద్య కుసుమం రాష్ట్రస్థాయిలో 643 ర్యాంకును సాధించి సత్తా చాటుకున్నాడు. ఇటీవల నిర్వహించిన నీట్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలో అత్యంత ప్రతిభను కనబరిచిన నగరంలోని ఆర్డిటి రిటైర్డ్ ఫీల్డ్ డాక్టర్ సయ్యద్ హుస్సేన్, రిజ్వానా పర్వీన్ దంపతుల కుమారుడు సయ్యద్ షాహుర్ రఫాత్ జాతీయ స్థాయి లో 10,907 ర్యాంక్ ను సాధించగా మంగళవారం రాష్ట్ర ర్యాంకులను ప్రకటించింది. ఇందులో రాష్ట్ర స్థాయి లో 643 ర్యాంక్ సాధించి సత్తా చాటుకున్నాడు. వైద్య విద్యను కడపలోని రిమ్స్ వైద్య కళాశాలలో పూర్తిచేసిన అతను పీజీ నీట్ ఎంట్రన్స్ లో అత్యంత ప్రతిభను కనబరచడం పై పలువురు అతనిని ప్రత్యేకంగా అభినందనలతో ముంచేత్తారు. పేదలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## చేపల పెంపకం కోసం రూ.4.42 లక్షలకు చెరువు వేలం



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని 74 ఉడేగోళం చెరువులో చేపపిల్లలు వదిలి, చేపల పెంపకం చేపట్టి తద్వారా అమ్ముకోవడం కోసం మంగళవారం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఇంచార్జి ఎంపీడీఓ మురళీ కృష్ణ, గ్రామ సర్పంచ్ దురుగమ్మ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి బి. వెంకటరాముడు వేలం నిర్వహించారు. ఈ వేలం లో 12 మంది ధరావతు చెల్లించి పాల్గొన్నట్లు కార్యదర్శి వెల్లడించారు. గుమ్మగట్ట మండలం రంగచేడు గ్రామానికి చెందిన ఎస్ఎన్ సురేష్ రూ.4,42,500 లకు బహిరంగ వేలం ద్వారా చేపల పెంపకం చేపట్టడాన్ని దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉలుగప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ - 2025 బ్రౌచర్ విడుదల

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ బ్రౌచర్ ని మంగళవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి సొంతింటి కల నిజం చేసుకోవాలనుకునే వారికి, సొంత స్థలం ఉండి, రేషన్ కార్డు కలిగి ఉన్నావారికి ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష, కేంద్ర ప్రభుత్వం 1.50 లక్షలు విడతల వారిగా ఇవ్వనుంది. దేశంలో ఇల్లు లేని అర్హత గల లబ్ధిదారులు ఉండకూడదని ముఖ్య ఉద్దేశంతో ఈ అంగీకార్ కార్యక్రమంలో వివిధ రకాలుగా ప్రచారాన్ని కల్పించి అర్హులైన వారందరికీ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని హౌసింగ్ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలో సెప్టెంబర్ 4వ తేదీన ప్రారంభించారనీ అందులో పీఎం ఏవై 1.%వా%లో పూర్తికాని ఇంటి లబ్ధిదారులకు వారి వారి ఇల్లు త్వరగా పూర్తి చేసుకోవాలని తెలియపరచడం.



పిఎంఏవై 2.0కు సంబంధించి ఇల్లు లేని మిగిలిన అర్హత గల లబ్ధిదారులకు ఈ స్కీం ద్వారా ఇల్లు మంజూరు చేయడం. పి ఎం ఏ వై 1.2 స్కీము నందు ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులందరికీ పిఎం సూర్య ముఫ్త్ బిజిలి యువజన ప్రయోజనాలపై అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చేయడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి చంద్రమ్మ, హౌసింగ్ డిఈఈ శ్రీనివాస్, ఏఈ ఫణిరాజ్, మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, సి.ఎల్.టి.సి. లు శరవణన్, రాఘవేంద్ర, టిఎంసి గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

# మహిళలకు చీరల పంపిణీ...



తాడిమర్రి , మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను మంగళ వారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ దేవర రామమోహన్ అద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ముఖ్య అతిథిగా సంస్కృతి ఫౌండేషన్ ఫౌండర్ ఒంటెలు శ్రీనివాస రెడ్డి, ధర్మవరం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంగలకుంట గోపాల్ రెడ్డి హాజరయ్యారు . దీనిలో భాగంగా, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, తాడిమర్రి మండలంలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపి పి కృష్ణ మోహన్ ,మరవపల్లి వన్నూర్ రెడ్డి , శంకర్ రెడ్డి , బిల్లే చంద్ర మోహన్ , నర్సింపల్లి బాస్కర్ ,రామాపురం చంద్ర బాబు నాయుడు, గంగాధర్, ఆంద్ర నాయుడు, పిన్నదర్రి రమణ , పులంపల్లి కిష్ట , పోతలయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు



బత్తలపల్లి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బత్తలపల్లి మండలం, గరిసెలపల్లి పంచాయతీలోని నేతివరంపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను భారతీయ జనతా యువ మోర్చా నాయకులు కప్పల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఎంపీయుపి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో బి జే వైఎం నాయకులు కేక్ కట్ చేసి, మంత్రి సత్యకుమార్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆనందాన్ని నింపింది. ఈ వేడుకలో పామల ఈశ్వరయ్య, ఏలూరి లక్ష్మీనారాయణ, ఏలూరి కొండయ్య, హరి, సాకే యుగంధర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

## - కేక్ కటింగ్, రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఘనంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి ధర్మవరం నియోజకవర్గం శాసనసభ సభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉషా, తేజస్వి లతో కేక్ కట్ చేసి, రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, మేదర శ్రీనివాసులు, పూల గంగాధర్, వెంకటాచలం, కాచర్ల హరీష్, నాగరాజ్ యాదవ్, బజంత్రీ శంకర, శంకర్ రెడ్డి, బాలకృష్ణ, నరసింహులు, అశోక్, గుంటిపల్లి చంద్ర, కుర్ర ఆంజనేయులు, కొత్తిమీర వెంకటేష్, కళ్యాణ్, మహిళా నాయకురాలు ముంతాజ్, రామాంజమ్మ, లక్ష్మీదేవి, పార్వతి బాయ్, శాంతమ్మ, లక్ష్మి, హసీనా, గంగమ్మ, అంజనమ్మ, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త వేసే బిన్ స్థలంలో మొక్కలు నాటించిన మునిసిపల్ చైర్ పర్సన్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో నింకంపల్లి రోడ్డు బాల యేసు కాలేజీ ఎదురుగా ఇది వరకు ఉన్న చెత్త కుండీల ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంను మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బాలయేసు కాలేజ్ కి ఎదురుగా ఉన్న చిత్త బిన్ లో చెత్త ఎక్కువగా వేయడం వల్ల, చెత్త అంతా రోడ్డులోకి వచ్చి, ఆ చెత్త నుండి వచ్చే దుర్వాసన వలన ప్రజలు మరియు ఆ చుట్టూ ప్రక్కల ఉన్న కాలేజ్ మరియు పాఠశాల విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని అక్కడ ఆ చెత్త బిన్ పాయింట్ ను తీపించి ఆ స్థలంలో విద్యార్థుల చేతనే మొక్కలు నాటించారు. త్వరలోనే పట్టణానికి ఈ - ఆటోలు రానున్నాయి, కనుక పుర ప్రజలందరూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఈ - ఆటోలు ప్రతి ఇంటి ఇంటికి వచ్చి చెత్త సేకరణ చేసి, ఆ చెత్తను డంప్ యార్డ్ కి తరలించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ పరుశురాం, పాఠశాల హెచ్.ఎమ్. పెన్నోబులం, టీడీపీ నాయకులు అంజి, హెల్త్ అసిస్టెంట్ కేశవ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవం

## - పేదల కోసం పరితపించే నాయకుడు సత్య కుమార్ యాదవ్ - హరీష్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు మంగళవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవ వేడుక బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని మంత్రివర్యుల ఫోటోకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టి, ఎన్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు ప్రజలకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు తీసుకొచ్చారని, ప్రజలతో అనుబంధాన్ని పెంపొందిస్తూ ఎల్లప్పుడూ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశీస్సులతో ధర్మవరం మరింత అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి దిశలో దారిచూపుతున్న సత్యకుమార్ యాదవ్ సేవలు



అపూర్వమైనవని, ప్రజా సమస్యల పరిష్కారం, వైద్య రంగంలో పురోగతి, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలలో ఆయన కృషి అందరికీ ఆదర్శమని హరీష్ బాబు తెలిపారు. ఇలాంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టకరమని, ఆయన ఆశీస్సులతో ధర్మవరం ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. కార్యక్రమం లో పలువురు నాయకులు మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన దిశను చూపిస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

# ధర్మవరంలో బ్యాంకింగ్ ఉచిత శిక్షణ అర్హత పరీక్షలు

## - లక్ష్యం చేరేవరకు విశ్రమించకండి - ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి పిలుపు

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: యువత తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేంతవరకు విశ్రమించ కూడదని ఉపాధ్యాయ సంఘాల గౌరవ సలహాదారు, సంస్కృతి సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ కే.హెచ్. డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన పురస్కరించుకుని, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ (నంద్యాల) సహకారంతో 120 మంది విద్యార్థులకు బ్యాంకింగ్ ఉచిత శిక్షణ అర్హత పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, జాతి నిర్మాణంలో యువత కీలక పాత్ర వహించాలన్నారు. అపజయం ఎదురైన సందర్భాల్లో నిరుత్సాహపడకుండా, మేధావుల చరిత్రను అధ్యయనం చేసి ప్రేరణ పొందాలని సూచించారు. తరువాత అర్హత పరీక్షలో పాల్గొన్న విద్యార్థినులకు ప్రవేశ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభా ఆధారంగా అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసి, వారిని




నంద్యాలలోని గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందేలా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రవేశ పత్రాలు త్వరలోనే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, కళాశాల సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు చేదింపు

## - 2 సంల క్రితం ఇద్దరు పిల్లలతో కలిసి తప్పిపోయిన మహిళ

## - బెంగళూరులో ఉండగా తీసుకొచ్చిన రూరల్ పోలీసులు

ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం మండలం పోతుకుంట గ్రామం లోని ఇప్పటికి సుమారు 2 సంవత్సరాల క్రితం బృందా వన కాలనీ నందు నివాసం ఉంటున్న వడ్డే రాజేశ్వరి అలియాస్ శ్రావణి, వయసు 27 సంలు భర్త వడ్డే శివ, బృందావన కాలనీ, పోతుకుంట, గ్రామానికి చెందిన మహిళ తన కూతురు వడ్డే చైతన్య శ్రీ కొడుకు నిఖిల్ తో పాటు ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లిపోయినది. ఆమె భర్త వడ్డే శివ ఫిర్యాదు మేరకు ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ లో సి ఆర్ నెంబర్.82/2023 యు/హెచ్ మహిళ, బాలిక మరియు అబ్బాయి మిస్సింగ్ కేసు నమోదు చేసినారు. అప్పటి నుండి వారి కోసం వెతకగా మంగళవారం 16వ తేదీ న తప్పిపోయిన మహిళ వడ్డే రాజేశ్వరి అలియాస్ శ్రావణి ఆమె 2 పిల్లలు బెంగళూరు ఉన్నారని సమాచారం మేరకు వారిని బెంగళూరు నుండి ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ కి పిలుచు కొని వచ్చి కేసు నిమిత్తం వారిని ధర్మవరం తహశీల్దార్ వారి ఎదుట హాజరు పరిచామని ఎస్సై శ్రీనివాసులు తెలియజేశారు.



# దళితులపై దాడులు... హత్యాచారాలను అరికట్టాలి

## - బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ సాకే విజయ్ కుమార్

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 24వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద దళిత రణభేరి మహా కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ మండలం వసంతపురం గ్రామం దళిత రణబేరి సంబందించిన కరపత్రం విడుదల చేశారు ధర్మవరం నియోజకవర్గ పార్టీ ఇంచార్జి సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ..... స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రాన్ని కేవలం 2 సామాజిక వర్గాలు అధికారం కోసం దోపిడీ చేస్తూ దళిత....బహుజనులను మోసం చేస్తున్నాయని, ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్దానాలు చేస్తూ దళితుల ఓట్లతో కుర్చీలు కైవసం చేసుకొని తిరిగి అదే దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు ఘోరాతి ఘోరంగా జరుగుతున్నాయని, ఆయన మండిపడ్డారు. ఈ అణచివేతలను పూర్తిగా అరికట్టేందుకు, దళితుల గళాన్ని రాష్ట్రానికి వినిపించేందుకు, దళిత బహుజనుల గౌరవం కాపాడుకునేందుకు దళిత రణభేరి నిర్వహిస్తున్నామని తెలిపారు. దళితులపై దాడులు, హత్యాచారాలను అరికట్టాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బియస్పాపి బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం మండలం కార్యదర్శి బండారు పుల్లన్న ఉపధ్యక్షులు సాకే దిలీప్ మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు మంగళవారం రోజు అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుకన్య మాట్లాడుతూ..ఓజోన్ పొర ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఓజోన్ పొర భూమి యొక్క స్ట్రాటోస్పియర్,లో ఉండి సూర్యుని ప్రమాదకరమైన అల్ట్రా వైలేట్ కిరణాలను లోపలికి రానివ్వకుండా జీవకోటికి రక్షణను కలిగిస్తూ ఉంటుంది.ఈ కిరణాలు నేరుగా భూమి ఉపరితలాన్ని చేరితే ఆరోగ్య ప్రయోజనాలకు హాని కలిగించి పంటలకు నష్టం కలిగించవచ్చు. ఓజోన్, పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మనం ఇండ్లలో వాడే రిఫ్రిజిరేటర్లు,ఎయిర్ కండిషనర్,ల నుండి విడుదలయ్యే క్లోరో ఫ్లోరో కార్బన్ వలన ఓజోన్ పొర దెబ్బతినే అవకాశం చాలా వరకు ఉంటుందన్నారు.అందుకోసం ప్రకృతిని కాపాడుకుంటూ ఓజోన్ పొరను పరి రక్షించుకునే బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా..పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు బహుమతులు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్జీసీ కోఆర్డినేటర్ చంద్రమోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మానిపల్లిలో వైరల్ ఫీవర్‌లపై అవగాహన



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండలం గౌడనహల్లి పంచా యితీ లో గల జమ్మానిపల్లి గ్రామం లో మంగళవారం,రోజు ఏఎన్ఎంలు, ఉష,లత, ఆశ,వర్కర్,నాగమణి,ల ఆధ్వర్యంలో వైరల్, ఫీవర్,డెంగ్యూ మలేరియా తదితర వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మురుగు నీరు రోడ్ల మీదకు రాకుండా ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని లేకపోతే మురుగు నీటి నిల్వ వలన అనారోగ్య సమస్యలు వస్తాయని తదితర అంశాలు గ్రామ ప్రజలకు తెలియజేసి వాటి గురించి అవగాహన కల్పించారు. అనంతరం బీపి,షుగర్,టెస్టింగ్ చేసి ఆరోగ్యం పట్ల పలు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం పాల్గొన్నారు.

## నానో యూరియాతో ఎన్నో ప్రయోజనాలు




నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీ పరిధిలోని బడవాం డ్లపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయా ధికారి అబ్దుల్ హక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నానో యూరియా వాడడం పట్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, రైతులు నానో యూరియాను ఉపయోగించుకొని అధిక దిగుబడులు సాధించ వచ్చున్నారు. వరి పంట సాగు చేసిన రైతులు వరి పైరు లో 25 రోజుల సమయం లో 45 రోజుల సమయంలో 1 బాటిల్ 500 ఎంఎల్ నానో యూరియాను 100 లీటర్ల నీళ్లు కలిపి పిచికారి చేయడం ద్వారా మనం సాధారణంగా వినియోగించే బస్తా యూరియా కంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని వివరించడం జరిగింది. అంతే కాక నానో యూరియా సాధారణ యూరియా కంటే ఎక్కువ శాతం లో పంటకు ఉపయోగపడుతుంది. వివరించారు.ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ మేనేజర్ నరేంద్ర, ఎంపిఇఓ అస్లాం, రైతులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి రోడ్డు దుస్థితి ఇలా.. పట్టించుకోని అధికారులు



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక అమరాపురంలోని ఉన్నత పాఠశాలకు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి, దాదాపుగా సంవత్సరము నుండి గుంతల మయంగా తయారైందని నిత్యం వేల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాదాచారులుగా పాఠశాలకు వెళుతుంటారు, ప్రజలు ప్రతినిత్యం చర్చించుకుంటున్నారు. ఈ దుస్థితి పట్టించుకోనే నాథుడే కరువయ్యారు. వైయస్సార్ సర్కిల్ నుంచి బస్టాండ్ కు వరకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా పాడయినది. ఈ ప్రధాన రహదారి మీద ప్రతినిత్యం వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు బస్సులు లారీలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. దాదాపుగా సంవత్సరం తరబడి ఈ ప్రధాన రహదారిపై ప్రతినిత్యం వేలాది కొలది ద్విచక్ర వాహనాలు బస్సులు తిరుగుతున్న అదేవిధంగా ఈ రహదారి మీదే ప్రజా ప్రతినిధులు అధికారులు చూసి చూడనట్టు వెళుతున్నారని ప్రజలు ప్రతినిత్యం చర్చించుకుంటున్నారు. ఈ విధంగా వర్షం వస్తే మోకాలు లోతు నీళ్లు నిలబడి తరచుగా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు గాని ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే గుంతలు ఏర్పడిన రోడ్డును మట్టితో పూడ్చాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రపంచంతో విద్యార్థులు పోటీ పడాలి

### – కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట : ఎమ్మెల్యే కందికుంట



గాండ్లపెంట ,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం దాదాపు 40 లక్షల పీఎం శ్రీ నిధులతో నిర్మించిన గ్రంథాలయ భవనం, రసాయనిక శాస్త్రం ప్రయోగశాల భవనం, కిచెన్ గార్డెన్ ను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఆధ్వ ర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని, కార్పొరేట్ పాఠశాలల కన్నా రెండింతలు మెరుగైన వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించి,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోషక విలువలతో కూడిన ఆహారం, ఏకరూప దుస్తులు,పుస్తకాలతో పాటుగా మెరుగైన విద్యను అందించేందుకు సమర్థవంతమైన ఉపాధ్యా యులను అందుబాటులో ఉంచి, విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేయడానికి విద్యావ్యవస్థ కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎంతో కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రపంచంతో పోటీ పడే విధంగా పిల్లలను తీర్చేదిద్దాలని, పండుగ వాతావరణంలో విద్యార్థులు చదువు ను అభ్యసించే విధంగా ఉపాధ్యా యులు తమ వంతు పాత్ర పోషించి, ప్రస్తుత ప్రపంచం ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు గత నాగరిక తను కూడా ప్రస్తుతం వినియోగంలోనికి తీసుకొస్తున్నారని, తథానుగుణంగా ఉపాధ్యాయులు వినూత్న రీతిలో నైపుణ్యాలను విద్యార్థులకు పెంపొందించే విధంగా నూతన ఒడవడిక లకు శ్రీకారం చుట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాబురావు, విద్యా శాఖ అధికారులు కృష్ణ నాయక్, శ్రీనివాసులు, ఏపీవో చంద్రశేఖర్, మండల కన్వీనర్ సీఎం కొండయ్య, భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి ,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సర్పంచులు రహమతుల్లా, శివప్ప నాయుడు, చంద్ర, సిద్ధారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ రెడ్డి నాయక్,మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, దొనకొండ ఆనంద్ , అక్రమ్ ద్వారనాల నరసింహులు, సూర్య శేఖర్ రెడ్డి, బుసణగారి దాసిరెడ్డి,బోర్ వెల్స్ రవి, మాజీ కో ఆప్షన్ సికిందర్, ఐటీడీపీ పవన్,మోహన్ కృష్ణ, మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, తాహిర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నెలాఖరులోగా ఈ పంట నమోదు చేసుకోవాలి



**కదిరి, మేజర్ న్యూస్ :** పంట సాగు చేస్తున్న రైతులు ఈనెల 30వ తేదీ లోపు తప్పనిసరిగా ఈ పంట యాప్ ద్వారా నమోదు చేసుకో వాలని నంబుల పూలకుంట వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు.నంబులపూలకుంట మండలం లోని వెలిచెలిమల, తాటిమానుగుంత గ్రామా లలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. కంది పంట సాగు చేసిన రైతు నాగరాజు పొలాన్ని పరిశీలించి, పిదవ కందిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై వివరిం చడం జరిగింది. ప్రస్తుతం కంది పంట కాలం 2 నుండి 3 నెలల మధ్య ఉన్నందున పంటకు చీడపీడల సమస్యలు ఏమీ లేవు కాకపోతే అంతర పంటగా 7సాళ్లు పెసర లేదా మినుము వేయడం ద్వారా పరాన్నజీవులను వృద్ధి చేయడానికి తోడ్పడతాయి. ఇది పంట కాలం తక్కువ సమయం పడుతుంది కాబట్టి అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అలాగే పైరు విత్తిన 90 నుండి 100 రోజులలో చిగుర్లను ఒక అడుగు మేరకు కత్తిరించడం ద్వారా ఎక్కువ కొమ్మలు ఏర్పడతాయి. అలాగే శనగపచ్చ పురుగు నివారణకు ఎకరాకు నాలుగు లింగా కర్షక బుట్టలను అమర్చి పురుగు ఉనికిని గమనించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. అలాగే ఎక్కడైనా ఆకులపై పురుగు గుడ్లు గమనించిన వెంటనే 5 శాతం వేప గింజల కషాయం పిచికారి చేసుకోవాలి. ప్రస్తుత దశలో కలుపు నివారణకై గుంటక తో గాని గొర్రు తో గాని అంతర్ కృషి చేయాలి. ప్రస్తుతం ఎక్కడైనా ఆకు చుట్టు పురుగు గమనించినట్లయితే నీటికి క్వినాల్ ఫాస్ కలిపి పిచికారి చేసుకోవాలని తెలియ జేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ ఈ నెల ఆఖరిలోగా ఈ పంట నమోదు చేసుకోవా ల్సిందిగా తెలి పారు. అలాగే అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు తెప్పించా మని 17,18 తేదీలలో మేకల చెరువు, మరికొమ్మ దీన్నె రైతు సేవా కేంద్రాల్లో యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అందజేస్తామని తెలిపారు. నానో యూరియా పై అవగాహన కల్పిస్తూ మండలంలోని వెలిచె లమల, ధనియానిచెరువు గ్రామంలో 200 లీటర్లు అందుబాటులో ఉందని తెలిపారు. ప్రత్యామ్నాయ వేరుశనగ పంట కోత ప్రయోగాలు ఈ నెలాఖరు లోపు పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నారాయణస్వామి రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకలు

### నిబద్ధత...సేవలతో జాతీయ స్థాయి నేత.. మంత్రి సత్య కుమార్ యాదవ్ : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి సమా హితం, సేవా భావం, పార్టీ సిద్ధాంతాల పట్ల అచంచల విశ్వాసం, విశ్వసనీయతతో జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందిన నేత, రాష్ట్ర వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ అని ఎంపీపీ ఆదినారాయణ యాద వ్ కొనియాడారు. మంగళవారం స్థానిక బస్ షెల్టర్ వద్ద సత్తి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ భారీ ఫ్లెక్సీన్ ఏర్పాటు చేసి కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదరణ యాదవ్ మాట్లాడుతూ క్రమశిక్షణ కార్యకర్తగా, ప్రజాసేవకులుగా సత్య కుమార్ యాదవ్ సమాజానికి అందించిన సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మక ధర్మవరం నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్ని కలలో నిలపడం జరిగిందని, ప్రజలు సైతం ఆయన చేసిన సేవలను, నిబద్ధతను గుర్తించి అఖండ విజయం అందివ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి గా రాష్ట్ర ప్రజా ఆరోగ్య పరిరక్షణకు, ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల అభీష్టం ఆశయాల సాధన, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థి నీలకు నోటు పుస్తకాలు, పెన్నులు, విద్యా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వరలక్ష్మి, సోమల ప్రకాష్, ఎంపీటీసీ మంజునాథ్, సీనియర్ నాయకులు రామకృష్ణ, మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, బిజె వైఎం జిల్లా నాయకులు కుల్లాయప్ప, ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, రాజా, చలపతి, సర్పంచులు నాగ భూషణ, గోపాల్, ప్రసాద్, గౌడ్, పలువురు కూటమి నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి క్రికెట్ టోర్నీ

# విజేతగా నిలిచిన డ్రాగన్ - 11జట్టు

## - మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు చేతుల మీదుగా ఫైనల్ కప్ అందజేత

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డిటి మైదానంలో మంగళవారం జరిగిన అటల్ బిహారి వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఫైనల్ పోటీలు ఘనంగా ముగిశాయి. గత ఆగస్టు 20న ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో దాదాపు 50కి పైగా జట్లు పాల్గొని 26 రోజుల పాటు హెూరాహెూరీగా పోటీలు సాగించాయి. ఫైనల్ మ్యాచ్‌లో డ్రాగన్ -లెవెన్స్ (158/10)(15.0) జట్టు, హిందూపూర్ హంటర్స్ (108/10)(13.0) జట్టుపై 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ పోరుకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు టాస్ వేసి ఆరంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ - ధర్మవరం శాసనసభ్యులు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరంభించిన ఈ అటల్ బిహారి వాజ్‌పేయి స్మారక టోర్నమెంట్ ఇప్పుడు ప్రతి సంవత్సరం సంప్రదాయంగా కొనసాగుతోంది. యువతకు క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి, ప్రతిభావంతులైన క్రీడాకారులు ముందుకు రావడానికి మంత్రివర్యులు ఇచ్చిన ప్రేరణ అపారమైనది. గత సంవత్సరం మొదలు పెట్టి, ఈ సంవత్సరం ఇంత పెద్ద స్థాయిలో 26 రోజులపాటు 50కి పైగా జట్లతో పోటీలు జరగడం ధర్మవరం క్రీడా చరిత్రలోనే విశేషం. గెలుపోటములు సహజం కానీ, యువతలో ఉత్సాహం నింపడం, వారి ప్రతిభను వెలుగులోకి తేవడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యం






అని అన్నారు. అలాగే మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారి పుట్టినరోజు ఇవాళే. ఆయన మన మధ్య ఉండాల్సింది, కానీ రాష్ట్రస్థాయి కలెక్టర్ల సమావేశం ఉండడంతో రాలేకపోయారు. అయినప్పటికీ ఆయన మనసు ఎప్పుడూ ధర్మవరం ప్రజలతోనే ఉంటుంది.

గత ఒకే ఏడాదిలో ధర్మవరం పట్టణానికి, నియోజకవర్గానికి ఆయన సాధించిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోయేంత గొప్పది. ధర్మవరం చెరువుల పునరుద్ధరణ, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారి అభివృద్ధి, పేదలకు వైద్యసేవలు అందించే విధంగా ఆరోగ్యరంగం బలోపేతం, చేనేత రంగానికి ప్రోత్సాహం ఇవన్నీ ఆయన కృషితోనే సాధ్యమయ్యాయి. యువత కోసం క్రీడా మైదానాలు, వనరులు పెంచడానికి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు అని ఆయన వివరించారు. హరీష్ బాబు మరింతగా ఉద్ఘాటిస్తూ సత్య కుమార్ యాదవ్ కేవలం రాజకీయ నాయకుడు కాదు, ఒక దూరదృష్టి కలిగిన అభివృద్ధి శిల్పి. ధర్మవరం యువతకు క్రీడల ద్వారా కొత్త అవకాశాలు కల్పించాలన్న సంకల్పం ఆయనది. ఈ టోర్నమెంట్ ద్వారా యువత ప్రతిభ వెలుగులోకి రావడం ఆయన సంకల్పానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా గౌరవ పురస్కారాలు ప్రకటించ బడ్డాయి.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ - సూర్యప్రతాప్ రెడ్డి (డ్రాగన్-లెవెన్స్), ఉత్తమ బ్యాటర్ - అబు తల్హా (హిందూపూర్ హంటర్స్), ఉత్తమ బౌలర్ భాస్కర్ (డ్రాగన్ లెవెన్స్), ఉత్తమ ఫీల్డర్ - ప్రశాంత్ రెడ్డి (డ్రాగన్-లెవెన్స్), ఉత్తమ వికెట్ కీపర్ - ఓబులేసు (డ్రాగన్-లెవెన్స్), ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ - అబు తల్హా (హిందూపూర్ హంటర్స్), వీరికి ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణశ్రీ, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పార్టీ నాయకులు, ముఖ్య అతిథుల సమక్షంలో జ్ఞాపికలు అందజేశారు.

## సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు నందు రూ.17 లక్షల వ్యయంతో నిర్మింప చేస్తున్నా సిమెంటు రోడ్డు పనులను మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లో మట్టి రోడ్లు లేకుండా సిమెంట్ రోడ్ల నిర్మాణ ానికి కృషి చేస్తున్నామని అందులో భాగం గానే 16వ వార్డులో 17 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివరిం చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నీసా, నాయకులు అ నిల్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, బాహావుద్దీన్ నాయకులు పాల్గొన్నారు.

## సేవ్ ఆర్‌డిటి.. జిల్లా కోర్టు వద్ద న్యాయవాదుల రిలే దీక్షలు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆర్డిటి పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని బహుజన లాయర్స్ ఫోరం ప్రతినిధులు నారాయణప్ప కోరారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టు వద్ద సేవ్ ఆర్డిటి పేరిట రిలే నిరాహార దీక్షలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నారాయణప్ప మాట్లాడుతూ.. ఆర్డిటి పరిరక్షణ జిల్లా ప్రజల కర్తవ్యం అన్నారు. ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ దీక్షకు బీసీ నాగరాజు తన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సి. మహేశ్వరి, సీనియర్ అడ్వకేట్ మాజీ వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు బి. నారాయణ రెడ్డి, ఏఐఎల్యూ నుంచి అడ్వకేట్స్ సతీష్ కుమార్, వీర, సూర్యచంద్ర ,ఐఎల్ఏ నుంచి వేణు, రాజారెడ్డి, అబ్దుల్ రసూల్, ఐఏఎల్ నుంచి సీనియర్ అడ్వకేట్ నరసింహులు, రంగనాయకులు, వైసీపీ లీగల్ సెల్ ఉమాపతి, అడ్వకేట్ పద్మ పాల్గొన్నారు.

### సూర్య కథనానికి స్పందన

## బస్ స్టేషన్‌లో పరిశుభ్రత కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి స్టేజ్ వద్ద ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను అపరిశుభ్రత సూర్య దినపత్రిక వార్త ప్రచురించింది. ఈ వార్తకు అధికారులు, పాలకులు స్పందిస్తూ మంగళవారం సర్పంచ్ పంచ రత్నమ్మ, కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికుల చేత బస్ స్టేషన్ నందు పరిశుభ్రత చేయించారు. దీనితో ప్రయాణికులకు ప్రజలకు బస్టాండ్ లోకి వెళ్లి కూర్చొనే వేసులు బాటు ఏర్పడింది. నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసిన సూర్య దిన పత్రిక యాజమాన్యం కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## అక్టోబర్ 19న ధన్వంతరి జయంతోత్సవం..

### నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అక్టోబర్ 19 ధన్వంతరి జయంతోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జయమానెమ్మ కళ్యాణ మండపంలో పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, గౌరవాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు శివప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్టీసీ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు కరపత్రాలను ఆవిష్కరించారు. పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులు 480, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు 520, ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ విద్యార్థులు 850, ప్రైవేట్ విద్యార్థులు 900 మార్కులతో పైబడి ఉత్తీర్ణత సాధించిన వారు మార్క్ లిస్ట్ క్యాస్ట్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి, ఎం శ్రీనివాసులు ఆర్టీసీ, డోర్ నెంబర్ 18-1-406 వేణుగోపాల్ నగర్ ఓల్డ్ టౌన్ అనంతపురం పిన్ కోడ్ 515005, సెల్ నెంబర్ 9441222874 చిరునామాకు ఈనెల 30వ లోపు పంపించాలని కోరారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు దివాకర్ ఎంపీడీవో, హనుమేష్, రమణ, శివయ్య, ఎస్కేయూ మురళి, బీసీ రామ్మోహన్, నరసింహులు, సత్యనారాయణమ్మ, ఉషాదేవి, వివేకానంద, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్టిసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## కూటమి ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

### 22వ తేదీ చలో విజయవాడకు తరలిరండి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో నూతన కౌలు చట్టం తెస్తామన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడచినా ఆ దిశగా చర్యలు చేపట్టలేదని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నాయకులు చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కౌలు రైతుల పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ నుంచి చలో అసెంబ్లీ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. నూతన కౌలు చట్టం తీసుకురావాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేల పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాకు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పాత కౌలు చట్టంలో లోపాలను సరిదిద్ది కొత్త నూతన కౌలు చట్టాన్ని అమలులోకి



చేస్తామన్న కూటమి ప్రభుత్వ నేతలు ఇంతవరకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో నూతన కౌలు చట్టాన్ని తీసుకొచ్చి, కౌలు రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా కౌలు రైతులు సెప్టెంబర్ 22వ తేదీ జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కౌలు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేష్ నాయకులు సుంకన్న, వన్నూరు స్వామి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు ఇస్మాయిల్ ఆహ్వానం మేరకు షాది మహల్ లో వివాహ వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి వివాహ రిసెప్షన్ కు పాల్గొని వధూవరులను టిడిపి సీనియర్ నాయకులు ఆశీర్వదించారు.

## మండల వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకులు, లత్తవరం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. మంగళవారం మండల వ్యాప్తంగా తెదేపా నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వైకాపా ప్రభుత్వం రేషన్ కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాల్లో పార్టీ గుర్తులు, వ్యక్తుల ఫోటోలు ముద్రించి ప్రజలను అయోమయంలోకి నెట్టేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం అలాంటి ఫోటోలు, పార్టీ గుర్తులు లేకుండా స్మార్ట్ కార్డులను ముద్రించి నట్లు తెలిపారు. బియ్యంతో పాటు ఇతర నిత్యావసరాలు పొందడంలో భవిష్యత్తులో లబ్ధిదారుల కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని భరోసా ఇచ్చారు. మండలంలోని ఇంద్రావతి గ్రామంలో మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, ఓబులేసు తెదేపా నాయకులు సుధాకర్ ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పెద్ద ముష్టూరు లో సచివాలయ సిబ్బందితో కలిసి నాయకులు చంద్రబోస్, రామకృష్ణ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. పట్టణంలో డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పలు వార్డుల్లో చేసిన స్మార్ట్ కార్డుల పంపిణీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు, వీఆర్వో షేక్షావలి సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు, వాడు నెంబర్లు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మండలంలోని దోని ముక్కుల మరియు వెలగొండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి లీనా వసుంధర మాట్లాడుతూ ముఖ్యంగా వివిధ రకాల పంటలలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగులు అయినా పచ్చ దోమ, పెనుబంక, తామర పురుగులు మొదలగు వాటి గురించి కాపాడటం కొనుటకు డ్రైమ్ తోట్ 2.0 ఏం ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి సుడులు లేక మువ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. వరిలో సూది దోమ నివారణకు బుక్ ప్రో పేజిని 1.6 ఏం ఎల్ లేక ఈతెన్ ఫ్రాక్స్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ అనిత దివ్యవాణి, ఏఈఓ శివరాజ్, ఎంపీఈవో నాగరాజు, రైతులు రాము, నారాయణస్వామి, లక్ష్మన్న, మల్లికార్జున, కేశవ, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక, విద్యారంగ సమస్యలపై రణభేరి..



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై రణభేరి కార్యక్రమం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం కళ్యాణదుర్గంలో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సెప్టెంబర్ 25న విజయవాడలో బహిరంగ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడం జరిగతుందని రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ తెలిపారు. ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి కమిషనర్ను వెంటనే నియమించాలని, డిఏలు విడుదల చేయాలి బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు బోధ నేతల పనుల నుండి విముక్తి కలిగించాలని, పాఠశాలల్లో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి కనకదాసు విగ్రహం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజా, జయచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జిల్లా కార్యదర్శులు అబ్దులు వహాబ్ ఖాన్, అర్జున్, సీనియర్ నాయకులు నాగరాజు, చిత్తప్ప, రాజేంద్ర, మంజునాథ్, మండల బాధ్యులు సాయిరాం, రామాంజనేయులు, అజయ్, రాజన్న, గోవింద, రంగప్ప సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం



తాడిపత్రి, మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని శ్రీ వివేకానంద పాఠశాల నందు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కొలిమిగుండ్ల మండలం పెట్టి కోట గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ కి బరోడా బ్యాంక్ మేనేజర్ రాజేష్ చేతుల మీదుగా రూ. 12వేలు ఆర్థిక అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజేష్ మాట్లాడు తూ.. సేవా సంస్థ సమాజంలోని పేదలకు విద్యార్థులకు ఎన్నో రకాలైనటు వంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడమనేది, ఆనందనీయ మైనది, అభినందనీయమైనది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బరోడా బ్యాంక్ మేనేజర్ రాజేష్ ,సేవ సంస్థ గౌరవ అధ్యక్షులు గురప్ప, ప్రధాన కార్యదర్శి రామేశ్వరం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్ మహిళ కన్వీనర్ విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, నాగభూషణరావు, సభ్యులు చెన్నయ్య, పెద్దయ్య, నాగేశ్వర్ రెడ్డి, ఉమాదేవి మరియు మదన్ మోహన్ పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం మున్సిపల్ కార్మికులు సిఐటియు నుండి ఏఐటియుసిలో చేరిక

### ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో పనిచేస్తున్న 20 మంది పారిశుధ్య కార్మికులు ఈ రోజు సిఐటియు నుండి ఏఐటియుసిలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అవుట్సోర్సింగ్ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అమలు చేయడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులకు పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు, 12వ పిఆర్సీ కమిటీ వేసి తక్షణమే ఐఆర్ ప్రకటించాలన్నారు. కార్మికుల సమస్యలపై ఏఐటియుసి చేస్తున్న పోరాటం చూసి కార్మికులు ఏఐటియుసిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి నాయక్, ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు బుడేన్, కళ్యాణదుర్గం మున్సిపల్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, నగేష్, వెంకటేష్, కాంతమ్మ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గుంతకల్లు కమర్షియల్ టాక్స్ అధికారికి వినతి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ సురేంద్ర రెడ్డికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటిఓ విజయకుమార్, అటెండర్ జిలాన్ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీస్ లో పనిచేయుచున్న విజయ్ కుమార్, జిలాన్ వీరిద్దరూ కలిసి జీరో వ్యాపారాలను నిర్వహిస్తున్న అయ్యప్ప ఫైర్ వర్క్స్, బట్టల దుకాణాలు, మంచి నూనె వ్యాపారం, బంగారు వ్యాపారాలు, మందుల ఏజెన్సీ, ఎరువుల దుకాణాలు, మార్వాడీలు నిర్వహిస్తున్న హెూల్ సేల్ వ్యాపారస్తుల నుండి నెలవారి మామూలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. వ్యాపారస్తుల నుండి ప్రభుత్వానికి రావాల్సిన కొట్లాది రూపాయల పన్నులు రాకుండా ప్రభుత్వానికి తీవ్రంగా నష్టం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు సత్తార్, రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు నారాయణ, భాష విశ్వనాధ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ బోర్డు మీటింగ్ లో పాల్గొన్న వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : వాల్మీకుల సంక్షేమం, ఎస్టి రిజర్వేషన్, వాల్మీకి జయంతి నిర్వహణ ఇతర అంశాలపై చర్చించేందుకు మంగళవారం విజయవాడ బీసీ సంక్షేమ భవన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ ( సుశీలమ్మ) అధ్యక్షతన వాల్మీకి వెల్ఫేర్ జెఎండి ఉమాదేవి ఆధ్వర్యంలో బోర్డు మీటింగ్ నిర్వహించారు. అనంతపురం జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ ఈ సమావేశంలో పాల్గొని తన అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఏపీ రైతు సంఘం డిమాండ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్న.. టమోటా పంటకు కిలో రూ.25 లు కనీసం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న టమోటా మండీలలో రైతు సంఘం నాయకులు పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిట్టుబాటు ధరలు అడిగి తెలుసుకున్నారు. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,పండ్లతోటలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం పోతలయ్య సంజీవరెడ్డి, వెంకట కొండ పరిశీలించి మాట్లాడారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొన్న మిర్చి, చీని,అరటి,పొగాకు, మామిడి రన్న బొప్పాయి, ఉల్లి రైతులు, నేడు టమోటా రైతులు రాష్ట్రంలో, జిల్లాలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక తీవ్రంగా నష్టపోవుతున్నారన్నారు. ఒకవైవు వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయాయని, విత్తనాలు ఎరువులు క్రిమిసంహారిక మందుల ధరలు విపరీతంగా పెరిగాయమీ,కానీ రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాలో టమోటా సుమారు 30వేల ఎకరాలలో సాగు అయినది ఎకరాకు రూ. 60 వేల నుండి రూ. 70 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే తీరా మార్కెట్లో ధర పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో టమోటా రైతులు ఉన్నారన్నారు. కనీసం పొలాల్లో టమోటా కోయడానికి కూలీలు ఖర్చులు కూడా రాకపోవడంతో పొలాల్లోనే పంటను వదిలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ, ఉధ్యాన శాఖల ఆధ్వర్యంలో టమోటా కిలో రూ.25 కనీసం ధరతో కొనుగోలు చేయాలి, జిల్లాలో ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసే ప్రతి నియోజకవర్గానికి కోల్డ్ స్టోరేజ్ జ్యూస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలి, పెట్టుబడి ఖర్చులు తగ్గించడానికి చర్యలు తీసుకొని ప్రభుత్వమే టమోటా ఇతర విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి..

## - ఏఐఎస్బి ఆధ్వర్యంలో డిఆర్ఓకు వినతి



**సత్యసాయి జిల్లా బ్యూరో మేజర్ న్యూస్:** అవినీతి అధికారి సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఏ ఐఎస్బి జిల్లా కార్యదర్శి పోతలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పోతలయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నారాయణరెడ్డి ఆ శాఖను గుప్పెట్లో పెట్టుకొని భారీగా అవినీతికి అక్రమాలకు పాల్పడుతిన్నారని, బినామీ పేర్లు తో గుడ్డు సరఫరాలో వందల కోట్ల రూపాయలకు పడగలెత్తారన్నారు. తమ శాఖలోని మహిళా ఉద్యోగులపై అసభ్యంగా ప్రవర్తిస్తూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తురన్నారు. ఆ శాఖకు రాజ్యాంగ శక్తిగా మారి భయబ్రాంతులకు గురి చేస్తున్నారనీ ఆయన తెలిపారు.ఇదేమని తాము ప్రశ్నించినందుకు తమపై బూతులు తిడుతూ నానా దుర్భాషలాడుతున్నారని, నారాయణరెడ్డి పై పత్రికల్లో వచ్చిన కథనాలు,అవినీతి అక్రమాల గురించి ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల రెడ్డికి ఫిర్యాదు చేసినందుకు నారాయణరెడ్డి ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా తమ సెల్ నెంబర్ తీసుకొని ఫిర్యాదు చేసిన వారిపై అసభ్య పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్నారనీ పోతలయ్య తెలిపారు. ఏవైనా తప్పుడు కథనాలు ప్రచురిస్తే చట్టపరంగా వ్యవహరించాలి గాని ఇలా బెదిరించడం సరైన చర్య కాదు అని,సంబంధిత శాఖ అధికారులు తక్షణమే విచారణ జరిపి ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాము అని వారు హెచ్చరించారు.

# దేవరపల్లిలో రైతు ఆత్మహత్యాయత్నం



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో రైతు నక్కా ఓబులేసు సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల మేరకు... నక్కా ఓబులేసు, నక్కా కృ ష్ణవేణి కుటుంబం వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. ఇటీవల చేసిన అప్పులకు రెండు ఎకరాల భూమి విక్రయించారన్నారు. భూమి కొనుగోలు చేసిన వ్యక్తి అప్పేచెర్ల చంద్రశేఖర్కు నక్కా ఓబులేసుకు బోరుబావి విష యంలో తఖరారు నెలకొందన్నారు. దీంతో అప్పేచెర్ల చంద్రశేఖర్ ఓబులేసు అన్నద మ్ముల భూమిలోని పైపులను ధ్వంసం చేయడంతో మనస్థాపానికి గురై పొలంలోనే పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడన్నారు. రాత్రి అయిన ప్పటికీ ఓబులేసు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలంలో వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో ఉన్న నక్కా ఓబులేసును హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. బాధితుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై పోలీసులను అడుగగా ప్రస్తుతం ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# కార్మికుల సమస్యలు పరిష్కారమే ఏపీ ఎంఈఎఫ్ లక్ష్యం

## -జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపీ ఎంఈఎఫ్ పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని నగరంలోని ఎన్జీవో సమావేశ భవనంలోఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏపీ ఎంఈఎఫ్) అనంతపురం జిల్లా సర్వసభ్య సమావేశం నగర కార్యదర్శి కేఆర్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం. అజయ్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సంక్షేమ పథకాలపై సరైన అవగాహన లేకపోవడంతో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. ముఖ్యంగా ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ఉన్నా.. ఎవరికీ తెలియదని... వేలకు వేల రూపాయలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నారని తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తిరుపాలు మాట్లాడుతూ కార్మికులు గౌరవంగా బ్రతకడానికి, తమ హక్కులు పొందడానికి ఎపీఎంఈఎఫ్ అండగా ఉంటుందని, తాను న్యాయవాదిగా ఉండి కార్మికుల లీగల్ సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సమావేశంలో అబ్రహం లింకన్ తన ప్రత్యేక శైలిలో పాటలతో కార్మికులను ఉత్తేజపరిచారు. గౌరవ సలహాదారు సోమి శంకరరావు పారిశుద్ధ్య కార్మికుల కృషిని ప్రశంసిస్తూ వారికి పాదాభివందనం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు లభించిన గౌరవం వారి పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి బండెల రవికుమార్ కార్మిక సమస్యలను జ్ఞానయుక్తంగా పరిష్కరించుకోవాలని సూచించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. వెంకట నరసయ్య మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో మున్సిపల్ కార్మికులకు అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓబులేసు, మన్నల రాఘవతో పాటు పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పారిశుద్ధ్య కార్మికులు, మలేరియా వర్కర్లు, , జెసిపి డ్రైవర్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించేటట్టు చూస్తాం..

## - ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళపాటి విద్యాసాగర్




**సత్యసాయి జిల్లా బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలకు అంచలంచెలుగా పరిష్కారం లభించేటట్టు చూస్తామని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళపాటి విద్యాసాగర్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జిల్లా అధ్యక్షుడు లింగా రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాసాగర్ మాట్లాడుతూ వేలాదిమంది ఉద్యోగులు నన్ను నమ్మకంతో అధ్యక్షులు గా ఎన్నుకున్నారని, ఎన్నో సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను అంచలంచెలుగా పూర్తి చేసుకుంటూ రావడం గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగులకు డిఏలు మరియు పిఆర్సిని ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి సమస్యలను ఎదుర్కోవడానికి ఒక సైనికుడిగా పని చేయాలని, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయస్సు కోరి అతి త్వరలో తీపి కబురు అందజేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని శక్తి వంచన లేకుండా కష్టపడి నెరవేరుస్తానని పేర్కొన్నారు. అంతకుమునుపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క ప్రతి అంశము రాష్ట్ర అధ్యక్షులకు తెలుసు అని, వారికి ఎన్ని సమస్యలపై అవగాహన ఉన్నదని, ప్రతిక్షణం ఉద్యోగుల యొక్క సంక్షేమం గురించి నిరంతరం కృషి చేస్తున్నాడన్నారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం చేయడానికి గొప్ప నాయకుడు లభించడం మన అదృష్టమన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కమిటీని రాష్ట్ర కమిటీ ప్రకటించింది. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా లింగా రామ్మోహన్, కమిటీ సభ్యులుగా శంకర్నారాయణ, కదిరి వేణుగోపాల్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, ఈశ్వరప్ప, లలితమ్మ, శంకర్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా తాలూకా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ మిత్రులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం అరవకూరు గ్రామంలో మంగళవారం, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులనుపంపిణీ చేసా రు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు పరచడం జరుగుతుందని రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధివైపునడిపిస్తున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు దీపంపథకం,తల్లికి వందనం, స్త్రీ శక్తి,అన్నదాత సుఖీభవ" వంటి పలు రకాల పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వంఅండగానిలుస్తోందని తెలిపారు.ఇప్పుడుఅందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకాచేరుతాయనిపేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ,అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతోకృషి చేస్తున్నారని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో అరవకూరు టీడీపీ గ్రామ అధ్యక్షుడు బంది శ్రీరాములు మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్ మండల టీడీపీ నాయకులు పుట్టా.నరేష్.గ్రామ నాయకులు డీలర్ విజయ్ కుమార్ బండే అంజి ఓబులేసు కవులు నారాయణ సంజమ్మ వడ్డే అంకమ్మ కురుబ ముత్యలక్క.బంది సంగప్ప. కురుబ శ్రీనివాసులు ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్.కురుబ సంగమేష్.నాగషేకర్ పెద్దన్న.కురుగుంట ప్రసాద్.చెన్నయ్య. సుబ్బారాయుడు, దనంజయ్య, రామాంజనేయులు. సురేష్. దేవేంద్ర. శివయ్య. నారాయణ. యల్లప్ప. సుబ్బయ్య. జయసింహ. తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ఆర్డిటి పొలికేకకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ చేయాలని.. సేవ్ ఆర్డిటి పేరుతో జిల్లా ఎస్సీ ,ఎస్టీ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురంలో తలపెట్టిన పొలికేక మహా ప్రదర్శన, కలెక్టరేట్ కార్యాలయం వరకు తరలివచ్చి కదం తొక్కిన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ఆర్డిటి అభిమానులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, కళాకారులకు అఖిలపక్ష కమిటీ నాయకులు బీసీ ఆర్ దాస్, అక్కులప్ప, ఎల్లన్న, సాకే హరి లు మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఆడిటి ద్వారా లబ్ది పొందిన.. ప్రతి ఒక్కరు .. స్వచ్ఛందంగా.. రాజకీయాలకు అతీతంగా .. ఉప్పెనలా తరలివచ్చి తరలివచ్చి విజయవంతం చేయడం హర్షనీయమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటి కి ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యువల్ చేయించాలని వారు కోరారు.

## నా భూమి నాకు ఇప్పించండి..



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని నరసం బూంది పంచాయతీలో సర్వే నంబర్ 8 -6 లో విస్తీర్ణం 0.31 సెంట్ల భూమిని దశాబ్ద కాలంగా సాగు అనుభవం లో ఉన్నామని వన్ బి,అడంగల్, ఆర్‌హెచ్, ఈసి, కాఫీలు రెవిన్యూ రికార్డుల్లో తమ పేర్లు మీద ఉన్నప్పటికీ తన భూమిని కబ్జాచేస్తుంటే అధికారులు అడ్డుకోలేక పోతున్నారని తిప్పే రంగప్ప గారి కుమారుడు మంజునాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా వస్తున్న భూమిని నరసంబుద్ది గ్రామానికి చెందిన నాగరాజు రికార్డులు మార్చేసి కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆయన తెలిపాడు. నాగరాజు పొలం పక్కనే తన భూమి ఉండడంతో నేను ఊరిలో లేని సమయంలో నా భూమిలో రాత్రికి రాత్రి పంట పెట్టి దౌర్జన్యం చేస్తున్నాడని మంజునాథ్ ఆవేదన వ్యక్తం చేశాడు. నా పేరిట వన్ బి 2242 పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదంటున్నాడు. ఈ మధ్యనే తన భూమిని కొలిచి సరిహద్దు దారుల సమక్షంలో సరిహద్దులను కూడా సర్వేయర్ చూపించడమైనదని బాధిత దు మంజునాథ్ తెలిపాడు. ఉన్నతాధికారులైన జోక్యం చేసుకొని తన భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని లేకపోతే నాకు చావే దిక్కని బాధిత దు మంజునాథ్ వాపోయాడు.

## రహమత్పూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను అక్కడే కొనసాగించాలి..

### సిపిఐ, ఏఐటియుసి, ఏఐవైఎఫ్, డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం రహమత్పూర్ నందు ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ హెల్త్ సెంటర్ ను ఇందిరానగర్ కు బదిలీ చేశారని రహమత్పూర్ సిపిఐ కాలనీ ఆటో నగర్ వీవర్స్ కాలనీ సూగూరు పలు ఏరియాలో నుంచి రోగులు ప్రైమరీ హెల్త్ సెంటర్ కు వచ్చి వైద్యం చేయించుకునే వాళ్ళు అని ఉన్నపలంగా పలంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఇందిరా నగర్ కు బదిలీ చేయడం ఆపివేయాలని సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రహమత్పూర్ నందు ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కొనసాగించాలని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సవీర, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కమల్ భాష, మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సిద్ధగిరి సురేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు సమీవుల్లా, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జిలాన్ భాష, సాదియా, అంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వ్యక్తుల దందాపై సిపిఐ ధర్నా



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు ప్రైవేట్ వ్యక్తులు అవినీతికి పాల్పడుతున్నారని, ఉన్నతాధికారులు స్పందించి వారి దందా అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు ధర్నా చేపట్టారు. కనీస విద్యార్హత లేని ప్రైవేట్ వ్యక్తులు విచ్చలవిడిగా దోపిటికి పాల్పడుతున్నారని, సబ్ రిజిస్టర్ కార్యాలయం రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొందని వాపోయారు. అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పవన్, సహాయ హాసన్, పట్టణ కార్యదర్శి లియాఖత్, ఏఐటీయూసీ నాయకులు మధు, నాయక్ రమణ మహేంద్ర, చంద్ర, శోభ కొండ య్య, శీను షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్నీషియన్స్‌కి ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలి

### - ప్రైవేట్ మెడికల్ లేబరేటరీ ప్రొఫెషనల్ అసోసియేషన్

ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:మంగళగిరిలోని ఆర్బి కన్వెన్షన్ హాల్ లో నవ్యాంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ లాబరేటరీ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సినీ ప్రముఖు లు డాక్టర్ గౌతమ్ రాజ్ సంఘం సభ్యులు లోగోను ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడిగా టి హరిబాబును ఎన్నుకోవడం జరిగింది. తదుపరి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన వి. దినేష్ ను రాష్ట్ర సహకార దర్శిగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ఈసీ నెంబర్ గా కె. ప్రకాష్, జె రవి ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...... దాదాపుగా 20 నుండి 25 వేల మెడికల్ లాబరేటరీలను ఒకే వేదికపై తీసుకొని వచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి టెక్నీషియన్ కి ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలని, ఆరోగ్యశ్రీలో భాగస్వామ్యం కల్పిస్తే దాదాపుగా 20 నుండి 25 వేల ప్రైవేట్ లేబలేటరీ కుటుంబాలకు జీవనోపాధి పొందే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.



## పాముకాటుతో ఆవు మృతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జోగన్నపేటలో ప్రభా కర్ కు చెందిన జెర్సీ ఆవు పాముకాటుతో మృతి చెందిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆవు ద్వారానే తమ కుటుం బాన్ని పోషించుకునే వారమని రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తమకు ఆదుకోవాలని రైతు ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ధర్మవరం శాసనసభ్యులు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గుడిసే దేవానంద్, బిజెపి సీనియర్ నాయకులు ఉత్తమ్ రెడ్డి, సుదర్శన్, డివిఎల్ ఆంజనేయులు, మైనుద్దీన్, ఖాసింవలి ,గంగాధర్, ఇడగొట్టు శ్రీనివాసులు, బోయ శ్రీనివాసులు, ఖాసిం వలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆటో సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జన్మదినం సందర్భంగా రక్తదానం

కదిరి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు కదిరి ప్రభుత్వ వైద్యశాల నందు 19వ సారి రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ అందరి అభిమాననాయకులు ఎంతో మంది యువకులకు ఆదర్శ ఆదర్శ వంతు లు,కరోనా కష్టకాలం లో భారతీయ జనతా పార్టీ పేద కార్యకర్తలకు సేవే మార్గంగా అండగా నిలిచి నేరుగా పేద కార్యకర్తల బ్యాంక్ ఖాతాల్లోకి కొంత ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నట్లు పేర్కొన్నారు.



## రైతులకు యూరియా అందుబాటులో ఉంచుతాం

### - రాచానుపల్లి సింగిల్ విండో అధ్యక్షులు

### పాము రాయి రఘు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రైతులు పంటల సాగుకు అవసరమైన యూరియాను.. అందుబాటులో ఉంచుతామని రాచానుపల్లి సింగిల్ విండో అధ్యక్షులు పామురాయి రఘు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామపంచాయతీలో దాదాపు 140 మంది రైతులకు 250 యూరియా పాకెట్లను సింగల్ విండో అధ్యక్షులు పామురాయి రఘు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా ... కేంద్రంతో మాట్లాడి అవసరమైన యూరియా అందుబాటులోకి వస్తుందని... రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే పంటల సాగుకు మోతాదు మేరకే యూరియా వాడాలని... అధిక మోతాదులో యూరియా వాడవద్దని తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కూడా రైతులకు ఆర్ఎస్ కె కేంద్రాలు, సొసైటీ కేంద్రాలు, ఫర్టిలైజర్ షాపులలో రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లికార్జున, గ్రామస్తులు దాసరి వేణుగోపాల్, మాలింగారెడ్డి, ఆదిరెడ్డి , రైతులు పాల్గొన్నారు.



## జెవివి రాష్ట్ర కమిటీకి ఎంపిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 13,14న విజయనగరంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలో అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులుగా జెవివి జిల్లా గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి. ప్రసూన,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు,ఎంపికైనట్లు మాజీ రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సాకే భాస్కర్,విద్యాసబ్ కమిటీ సభ్యులుగా ఎస్.మహమ్మద్ జిలాన్,వైద్య విభాగం సబ్ కమిటీ కో-కన్వీనర్ గా కె.లక్ష్మీనారాయణ,మ్యాజిక్ సబ్ కమిటీ సభ్యులుగా ఎం ప్రసాద్,సమత సబ్ కమిటీ సభ్యులుగా కె.నాగరత్న ఎన్నికయ్యారని ఆయన అన్నారు "మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును"అని చెప్పిన గురుజాడ అప్పారావు నడయాడిన నేలలో రాష్ట్ర మహాసభ ఎంతో ఉత్సాహంగా జరిగిందని, రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారని అన్నారు. ఈ మహాసభలో రాబోవు రెండు సంవత్సరాల కాలంలో జెవివి చేపట్టబోయే భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవడం జరిగిందని,వాటిని నూతన నాయకత్వం అమలు పరుస్తుందని ఆయన తెలియజేశారు.



## "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ "ప్రోగ్రామ్ అవగాహన పోస్టర్స్ విడుదల

### - 17 నుండి మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2, రెండవ తేదీ వరకు రెండు వారాలపాటు ," స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " "(ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం)అను సమగ్ర ఆరోగ్య ప్రచార వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ,ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడమైనదన్నారు. ప్రజలందరూ " స్వస్థ్ నారి ు సశక్త్ పరివర్ అభియాన్"( ఆరోగ్యవంతమైన మహిళా శక్తి వంతమైన మహిళా కుటుంబం) అను కార్యక్రమం లో మీకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో పాల్గొని అవసరమైన ఆరోగ్య సేవలు పొందాలని , జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి , డాక్టర్ ఇ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు,

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని నాగలాపురం పంచాయతీలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసాత్మంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తెదేపా యువ నాయకుడు గోవింద్, వీఆర్వో శివరాజ్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేపట్టారు... ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ గుండ్లపల్లి వెంకటేశులు, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## గ్రామ సర్పంచ్‌లకు రెండు రోజుల శిక్షణ



రాయదుర్గం, మేజర్ న్యూస్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండురోజుల శిక్షణలో భాగంగా ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామ సర్పంచ్ లతో పాటు మండల పరిషత్ అధ్యక్షులకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ప్రత్యేకాధికారి నాగేశ్వర రావు. రీసోర్స్ పర్సన్ (అనంతపురం ఎంపీడీఓ) దివాకర్, డీపీఆర్సీ బాలగంగిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి గోవిందరాజులు స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విద్యావతి, ఈఓపీఆర్డీ మురళీ కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్ లో.. రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని 30 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో.. కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున స్మార్ట్ రేషన్ కార్డులు మంగళవారం లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ కార్డును పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ స్మార్ట్ కార్డ్ వల్ల రేషన్ సమాచారం మన మొబైల్ లోనే చూసుకోవచ్చు నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో మన మొబైల్లో తెలుసుకోవచ్చు అని ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది స్టోర్ డీలర్లు ప్రసన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసోత్సవాన్ని విజయవంతం చేయండి : సీడీపీఓ



శింగనమల,మేజర్ న్యూస్ :ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాదిగా ఉంటుందని, ప్రాజెక్టు పోషణ మాసోత్సవాన్ని విజయవంతం చేయాలని శింగనమల సీడీపీఓ చల్లా లలిత తెలియజేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పోషణ మాసోత్సవంలో పిల్లలకు సంబంధించిన వివిధ అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. స్థూలకాయం నివారణ, బాల్య దశ సంరక్షణ మరియు విద్య, శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం, తదితర అంశాలపై సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు ఒక నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఊబకాయం అనేది సాధారణ ప్రమాదకరంగా మారిందన్నారు.దీనిలో బాల్య ఊబకాయం అనేది తీవ్ర సమస్య అని, కేవలం కొద్ది సంవత్సరాల్లోనే ఉబకాయమున్న పాఠశాల వయస్సు పిల్లల సంఖ్య పదిరెట్లు పెరిగింది.తల్లిదండ్రులు వారి పిల్లల ఆహారపు అలవాట్లతో పాటు, రోజువారి దినచర్య, శారీరక శ్రమ, నిద్ర వంటి విషయాల్లో శ్రద్ధ వహించాలన్నారు. పిల్లలలో మంచి ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని, పిల్లలను జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉంచాలని,ఆరోగ్యకరమైన అల్పాహారం అలవాటు చేయాలని, పిల్లలను అతిగా తిననివ్వ వద్దని, తినేటప్పుడు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని తెలిపారు.శారీరక శ్రమ అలవాటు చేయాలని అవగాహన కల్పించాలి. పోషణ మాసోత్సవాల ద్వారా తల్లిదండ్రులు పూర్తి అవగాహన పొంది తమ పిల్లలకు సరైన మార్గంలో శక్తివంతమైన పోషణను అందించేలా ప్రోత్సహించాలి అనేది ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు డిఏ, ఐఆర్ ప్రకటించాలి : ఏపీటీఎఫ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంబిస్తున్న సాచివేత ధోరణికి, డి ఏ ,ఐ ఆర్ ల ప్రకటన జాప్యానికి నిరసన కార్యక్రమం ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌనిపాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ఎండగడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ కూటమి ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిందే కానీ అది ఆచరణకు నోచుకోలేదని ఒకటన్న సంవత్సర కాలంగా వేచి చూసి తప్పని పరిస్థితులలో రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సత్వరమే ప్రభుత్వం 12వ వేతన సంఘాన్ని నియమించాలని 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని బకాయి పడ్డ నాలుగు డిఏలను విడుదల చేయాలని పాఠశాల విలువైన బోధనా సమయాన్ని వృథా చేస్తున్న అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని బోధినేతర పనుల ద్వారా విద్యార్థులకు న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు అంటే కేవలం ఉచిత పుస్తకాలు దుస్తులు నోటు పుస్తకాలు మధ్యాహ్నం భోజనం కోసం మాత్రమే వస్తున్నట్లు ఉపాధ్యాయులు వాటి అమలు ప్రభుత్వ పథకాల పర్యవేక్షణకు మాత్రమే కేటాయించినట్లు పరిస్థితిని ఏర్పడేలా చేయడం తగదన్నారు. అసంబద్ధ అశాస్త్రీయ జిపిఎస్ ను రద్దుచేసి అందరికీ ఆమోదయోగ్యమైన ఓపిఎస్ విధానాన్ని తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ రంగ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే దశల వారి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ సుభద్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ టి కృష్ణ అంజలీదేవి ప్రేమావతి శ్రీదేవి ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప జిఓ కమిటీ కన్వీనర్ బాలా రామ్మోహన్ సాంస్కృతిక కమిటీ కన్వీనర గురు రాజ్ నాయకులు తిప్పే స్వామి శ్రీనివాసులు హనుమంతు నాగరాజ్ శివారెడ్డి అడవి రాజు ఈశ్వరయ్య లక్ష్మీనారాయణ నాగరాజు సూర్యనారాయణ ఆంజనేయులు నాగరాజు రామలింగ శ్రీపతి రామ్మూర్తి శ్రీనివాసమూర్తి ఎల్లప్ప మదన్మోహన్ ఈశ్వరయ్య ఓబన్న కలిముల్లా సుహాయల్ నాగభూషణ మన్సూర్ సాదిక్ తదితర 100 వందమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు అనంతపురం టిడిపి పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని గతంలో మాదిరి రేషన్ కార్డుల ఏ నాయకుడి ఫోటోలు లేకుండా పంపిణీ చేయడం హర్షనీయమని తెలియజేశారు.కూటమి ప్రభుత్వంలో నూతనంగా వివాహం చేసుకున్న వారికి నూతన కార్డులు పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కళ్యాణి, డీలర్ దేగల శ్రీనివాసులు,టిడిపి నాయకులు లక్షుమయ్య,ఓబుళపతి,ఓబులేసు,ఎర్రిస్వామి, నారాయణస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలోని నందలపాడు లో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను కౌన్సిలర్ విజయ్ కుమార్, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమం ధ్యేయంగా పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. "దీపం" పథకం, "తల్లికి వందనం", "స్త్రీ శక్తి", "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. "ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి %-% సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయకుమార్, వీఆర్వో రామాంజినేయులు,స్టోర్ డీలర్ పుల్లయ్య, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ అపర్ణ , రామయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.





## రైతు సహకార సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం రూరల్ కిరికెర కోపరేటివ్ రైతు సహకార సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన మలుగూరు శంకరప్పకు పౌల్ట్రీ రైతులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులు నాగభూషణ్ రెడ్డి, తిమ్మారెడ్డి, ప్రశాంత్, చంద్రప్ప తదితరులు సహకార సంఘం అధ్యక్షుడు శంకరప్పకు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పని ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శి హాస్పిటల్ పాలు

### వైద్య ఖర్చులకోసం దాతల సహాయం చేయండి..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవుల నాయక్ విధులు నిర్వర్తిస్తున్నారు వారం రోజులు క్రితం ఐ.వి.ఆర్.ఎస్ కు ఉదయాన్నే వస్తుండగా బైక్ నుండి కిందికి పడడం జరిగింది డాక్టర్ రెస్ట్ తీసుకోమన్నప్పటికీ తప్పనిసరి స్వామిత్య సర్వే ,విధులకు రావడంతో తీవ్రమైన జ్వరము బ్లడ్ ఇన్ఫెక్షన్ తో హెల్త్ సీరియస్ కండిషన్ లోకి వెళ్లింది ప్రస్తుతం సవేరా హాస్పిటల్ అనంతపురం నందు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు వెళ్లే అవకాశం కోసం దాతలు ఎవరైనా చికిత్స ఖర్చులకోసం ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమైక్య తరఫున దాతలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. 9573133626, 9381714787 సంబంధిత నెంబర్కు తగిన ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరం (ఏపీజేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులుగా కన్నా



తాడిపత్రి, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరం (ఏపీజేఎఫ్) అనంతపురం ఉమ్మడి జిల్లాల నూతన కమిటీ ఎన్నిక అనంతపురం జిల్లా కేంద్రం నందు వాల్మీకి కళ్యాణమండపంలో మంగళవారం నిర్వహించారు. నూతన కమిటీలో భాగంగా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా తాడిపత్రి పట్టణానికి చెందిన కన్నా(వార్త రిపోర్ట్) ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తాని అన్నారు.ప్రజా సమస్యలు వెలికితీయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. నా మీద నమ్మకముంచి నన్ను ఏపీజేఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించినందులకు రాష్ట్ర అధ్యక్షులు పి. శివ రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు అనిల్, ఏపీజేఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు శ్రీహరి మూర్తిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సామాజిక వర్గాల మధ్య వైషమ్యాలు పెట్టడం వైసిపి నైజం..

### వారి ప్రభుత్వ హయాంలోనే దళితులపై దాడులు అధికంగా జరిగాయి..

### పవన్ కళ్యాణ్‌పై దుష్ప్రచారం చేస్తే ఎస్సీలుగా తిప్పి కొడతాం.. జనసేన నాయకులు సిద్దు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సామాజిక వర్గాల మధ్య వైషమ్యాలు పెట్టి చలికాచుకోవడం వైసిపి డిఎన్ఏ లోనే ఉంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేసి ఎస్సీలకు దూరం చేయాలని కుట్రలు పనితే, ఆ కుట్రలను ఎస్సీలుగా తిప్పికొడతామని జనసేన నాయకులు సిద్దు ( ముత్యాలు) అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారన్నారు. అంతటి ఓటమిని చూసిన తర్వాత ఏ పార్టీ అయినా ఆత్మ పరిశీలన చేసుకుంటుంది. కానీ వైయస్ జగన్ నాయకత్వంలోని వైసీపీ మాత్రం ఎదురు దాడిని అజెండాగా ఎంచుకొని సామాజిక వర్గాల మధ్య వైషమ్యాలు పెట్టి లబ్ధి పొందాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ప్రచారాలను ఎస్సీలే కాదు రాష్ట్ర ప్రజలు ఎవరూ కూడా నమ్మరని వైసీపీకి తెలిసేలా చేస్తాం. మరి ముఖ్యంగా వైసిపి హయాంలో దళితులపై అత్యధికంగా జరిగిన దాడులకు వైసిపి సమాధానం చెప్పే వరకు వదిలేది లేదని సిద్దు అన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి..



అగళి మేజర్ న్యూస్: ఎస్సీల వర్గీకరణకు త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ఏ బి సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని లేకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ స్టేట్ ప్రచార కార్యదర్శి అలు పనపల్లి శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం అగలి తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుబ్బారావుకు దండోరా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అల పనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ బి సి వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఎస్సీ ఉద్యోగ నియామకాలు ఆపాలని, మాదిగ విద్యార్థులకు న్యాయం జరిగేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని, ఆటో డ్రైవర్ల కష్టాల నుండి గట్టెక్కించడానికి రోజుకు 5లీటర్ల ప్రకారం 50 శాతం సబ్సిడీతో ఇంధనం సరఫరా చేయాలని, పేదలు ప్రాణాంతకరమైన వ్యాధులకు ఖరీదైన మందులు కొనలేక ఆందోళన చెందుతున్నారని మెడికల్ షాపులలో మందులు పేదలకు సగం ధరకే విక్రయించాలని ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విజ్ఞప్తి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ స్టేట్ ప్రచార కార్యదర్శి అలు ప నపల్లి శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షుడు కాంతరాజు, నవీన్ కుమార్ మంజునాథ్ రాజు,నరసింహమూర్తి,కృష్ణ, భోజరాజు,వెంకటేష్, దేవరాజు ముర్తప్ప, సిద్దేశ్,బుడ్డా కాంత తదితరులు పాల్గొన్నారు.

### స్టార్ట్ అప్ కంపెనీల సాంకేతికత నైపుణ్యతపై

# విస్తృతస్థాయి అవగాహన సదస్సు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆవిష్కార ఆంధ్ర, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అంకుర సంస్థల ఏర్పాటుకు కావలసిన సాంకేతిక, నైపుణ్య అంశాల గురించి ఒక విస్తృత అవగాహన కార్యక్రమాన్ని సంస్థ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జీవి సుబ్బారెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యొక్క ఒక కేంద్రము మన జేఎన్టీయూ అనంతపురంలో ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అందరూ తమ మేధస్సులో అంకురించిన ఆలోచనలను కార్య రూపంలో కి మార్చి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో తమ అవకాశాలను విస్తృతం చేసుకోవడానికి ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఒక సువర్ణ అవకాశమని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో ఇమిడి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. గోపీనాథ్ ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా వచ్చిన వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్స్ గా ఎస్. బాల ఓబులమ్మ, పి. పరమేష్ నాయక్, ఏ. సేతు మాధవ్, వి. గణేష్ మణికంఠ, ఎం సమీరాబాను, ఎం. పద్మావతి, వి. హరి చందన్ విచ్చేసి, దృశ్య శ్రవణ ప్రదర్శన ద్వారా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పోర్టల్ లో ఏ విధంగా రిజిస్ట్రేషన్, తదితర అంశాలను పొందు పరిచి, మొత్తం ద్వారా తమకు అభివృద్ధి ఉన్న రంగంలో నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవచ్చునో తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రతి కుటుంబాల నుండి ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కావలసిన అన్ని అంశాలను ఎంతో విపులంగా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ బి. దుర్గాప్రసాద్, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తికరంగా పాల్గొన్నారు. కార్యక్రమానంతరం రిసోర్స్ పర్సన్ పరమేష్ నాయక్ విద్యార్థుల మదిలో జనించిన ఆలోచనల గురించి చర్చించారు.

## రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ శిక్షణ కార్యక్రమం..



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఇంధన శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ సహకారంతో, సబ్జెక్ట్ నాలెడ్జ్‌ను అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా విస్తరించింది. హైదరాబాద్‌లోని రెండు రోజుల ఫిజికల్ ట్రైనింగ్ కాన్సర్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రారంభించింది. అనంతపురం లో ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, వార్డ్ ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, మునిసిపల్ అధికారులతో సహా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన వాటాదారులు, సుస్థిర ఇంధన-సమర్థవంతమైన భవన నిర్మాణ పద్ధతులపై దృష్టి సారించే కార్యక్రమానికి హాజరయ్యారు. బి ఈ ఈ సర్టిఫైడ్ మాస్టర్ ట్రైనర్లు డా. సయ్యద్ మోజ్జామ్, కవరింగ్ మస్త్యా సోమ్యా, కవరింగ్ డిజైన్, అవగాహన, నీరు, వ్యర్థాల నిర్వహణ, ఎన్వలప్ ఆప్టిమైజేషన్ మరియు స్థిరమైన సైట్ ప్లానింగ్. అర్. దార్ల శ్రీనివాస్, ఈఆర్. ఆంధ్రప్రదేశ్‌లో హరిత భవనాలు, ఇంధన సామర్థ్యం, ఇంధన సంరక్షణను ప్రోత్సహించడానికి మార్గదర్శకాలను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఏ ఎస్ సి ఐ నుండి తమడ శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పాల్గొనేవారితో నిమగ్నమయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమానికి అనంతపురం సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్‌లోని లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్, అనంతపురం క్రీడాయ్ సభ్యులు సహా స్థానిక సంస్థలు తమ మద్దతు, సహకారాన్ని అందించాయి. అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాల స్వామి ఈ శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## స్టోర్ కార్డులు పంపిణీ..

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు 13వ డివిజన్ కన్వీనర్ కురవ నర్మదా ఆధ్వర్యంలో స్టోర్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. క్లస్టర్ లక్ష్మీనాయుడమ్మ, సునీల్ ప్రతి ఇంటికి వెళ్లి కార్డులను అందజేశారు. కార్యక్రమంలో బల్ల పల్లవి, సరిపూటీ రమణ, సచివాలయ సిబ్బంది జయలక్ష్మి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

